# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 290 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | ఆదివారం 11 జనవరి 2026


# హైవే.. రద్దీ

## కిటకిటలాడుతున్న బస్టాండ్లు



- హైదరాబాద్-విజయవాడ హైవేపై సంక్రాంతి వాహనాల రద్దీ
- ట్రాఫిక్ తప్పాలంటే ఈ దారుల్లో వెళ్లండి
- సంక్రాంతి సందర్భంగా నేషనల్ హైవేలపై భారీగా పెరిగిన వాహనాల రద్దీ
- ఈ నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణికులకు కీలక సూచనలు చేసిన పోలీసులు






## బయటపడ్డ ఉగ్ర బంధం

- పాక్‌లో ఒకే వేదికపై హమాస్, లష్కరే తోయిబా అగ్రనేతలు...
- పాక్‌లో లష్కరే తోయిబా నేతలతో వేదిక పంచుకున్న హమాస్ కమాండర్
- హమాస్‌కు కొత్త కార్యక్షేత్రంగా మారుతున్న పాకిస్థాన్
- గాజా సహాయం పేరుతో ఉగ్ర కార్యకలాపాలకు భారీగా నిధుల సేకరణ
- నిఘా సంస్థల కళ్లుగప్పేందుకు డిజిటల్ వాలెట్ల వినియోగం

# జగన్‌కి నాగరికతపై అవగాహన లేదు



- నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియని వ్యక్తి జగన్: సీఎం చంద్రబాబు
- నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్‌కి తెలియదు
- నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారు
- దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయి
- ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారు

**అమరావతి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరును మరోసారి తప్పుబట్టారు సీఎం చంద్రబాబు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా - మిగతా3లో



తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు

# వైసీపీ కుట్ర

- దేవుడంటే భయం, భక్తి లేని వ్యక్తిని టీటీడీ చైర్మన్‌గా నియమించి నాశనం చేశారు: వైసీపీపై మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫైర్
- కూటమి ప్రభుత్వంపై వైసీపీ విష ప్రచారం చేస్తోందని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శ
- ముక్కోటి ఏకాదశి నాడు తొక్కిసలాట జరిగిందని అబద్ధాలు ప్రచారం చేశారని ఫైర్
- గత ఐదేళ్లలో తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చారని తీవ్ర విమర్శలు

**తిరుమల**

తిరుమల పవిత్రతను లక్ష్యంగా చేసుకుని, కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకు వైసీపీ ముష్కర మూక విష ప్రచారం చేస్తోందని, భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతోందని రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో - మిగతా3లో



## చరిత్రపై దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలి

- మన పూర్వీకులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు
- ఎన్నో పరీక్షలు, కష్టనష్టాలను ఎదుర్కొన్నారు
- ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణం
- అజిత్ డోభాల్ కీలక వ్యాఖ్యలు

## చైనా, పాక్‌కు చెక్



- కొత్త నేవీ బేస్ ఏర్పాటు చేయనున్న ఇండియన్ నేవీ..
- కొత్తగా ఏర్పాటు కానున్న నేవీ బేస్..
- ఇప్పటికే అక్కడ ఉన్న డాక్ కాంప్లెక్స్‌కు ఉపయోగపడుతుంది
- ఆధునిక గన్స్, ఆయుధాలు ఉంచేందుకు అవకాశం ఉంది

## శాంతి భద్రతల పరిరక్షణలో

# రాజీపడొద్దు

- మతాల మధ్య చిచ్చు పెట్టే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- స్నేహపూర్వక సేవలు అందిస్తూ పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కషి చేయాలి
- లా అండ్ ఆర్డర్ నిర్వహణ పకడ్బందీగా ఉంటూ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి



**కాకినాడ**

శాంతి భద్రతల పరిరక్షణ వ్యవహారంలో కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణ పకడ్బందీగా ఉంటూ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని తెలిపారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. శనివారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. కమాండ్ కంట్రోల్ రూం, ఆఫీసర్స్ జిమ్ తదితర విభాగాలను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూంలో డయల్ 100 పని తీరుపై ఆరా తీశారు. అత్యవసర - మిగతా3లో

# జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

- ప్రపంచంలో ఎన్నో నగరాలు నదుల ఒడ్డునే ఉన్నాయన్న నారాయణ
- హైదరాబాద్, అమరావతి సచివాలయాలను పోల్చడం సరికాదని వ్యాఖ్య
- అమరావతి ఐకానిక్ టవర్లు చాలా విశాలంగా ఉంటాయన్న మంత్రి

**అమరావతి**

ఏపీ రాజధాని అమరావతిని నదీగర్భంలో నిర్మిస్తున్నారంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ విమర్శలు గుప్పించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన నగరాలెన్నో నదుల ఒడ్డునే ఉన్నాయని... నదీగర్భంలో అమరావతి అంటూ అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇక, సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతిలో నిర్మిస్తున్న సచివాలయాన్ని హైదరాబాద్ లోని సెక్రటేరియట్ తో పోల్చి చూడటం సరికాదని అన్నారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి, మంత్రులు, కార్యదర్శులు, శాఖాధిపతులు, వారి సిబ్బంది అంతా ఒకే - మిగతా3లో



# గోపాలపురం క్రికెట్ టోర్నమెంట్ లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి

**పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గోపాలపురం మండలం వేళ్ల చింతలగూడెం గ్రామంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గారు, ఆర్.ఎం ఫౌండేషన్ మధు సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యేల క్రికెట్ టోర్నమెంట్ లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేక అతిథిగా హాజరై క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు, యువత ప్రతిభకు ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా మైదానంలోకి దిగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువతతో కలిసి బ్యాటింగ్ చేయడంతో పాటు బౌలింగ్ చేసి క్రీడాకారుల ఉత్సాహాన్ని మరింత పెంచారు. ఎమ్మెల్యే ఆటతీరును చూసి ప్రేక్షకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అనేది కేవలం పంటల పండుగ మాత్రమే కాకుండా గ్రామీణ సంస్కృతి, ఐక్యత, స్నేహబంధాలను బలోపేతం చేసే



మహత్తర పండుగ అని అన్నారు. గ్రామాల్లో నిర్వహించే క్రీడా పోటీలు యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచి క్రమశిక్షణ, నాయకత్వ గుణాలు అలవర్చుతాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే, ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కు, ఆర్.ఎం ఫౌండేషన్ మధు ను ప్రత్యేకంగా అభినందిస్తూ, గ్రామీణ యువత కోసం క్రీడా వేదికలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. పోలవరం



నియోజకవర్గంలో యువత అభివృద్ధి కోసం క్రీడలు, విద్య, ఉపాధి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముగింపులో నిర్వాహకులకు, పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రికెట్ జట్ల సభ్యులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బయటపడ్డ ఉగ్ర బంధం

పాకిస్థాన్ మరోసారి ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారుతోందన్న వాదనలకు బలం చేకూరుస్తూ ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్‌కు చెందిన సీనియర్ కమాండర్ ఒకరు, పాకిస్థాన్‌లో నిషేధిత ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తోయిబా (ఖామ) నేతలతో కలిసి ఒకే వేదికను పంచుకున్నారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో జరిగిన ఈ బహిరంగ సభకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు ఇప్పుడు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. ఈ వీడియోలలో కనిపించిన వ్యక్తిని హమాస్ సీనియర్ కమాండర్ నాజీ జహీర్‌గా గుర్తించారు. లష్కరే తోయిబాకు రాజకీయ ముసుగుగా భావించే పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ఘటనపై ఉగ్రవాద నిరోధక నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హమాస్, లష్కరే తోయిబా నేతలు కలిసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించడం ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు పెను ముప్పుగా విశ్లేషకులు అభిప్రాయపడుతు న్నారు. ఈ ఘటనపై పాకిస్థాన్ ప్రభుత్వం గానీ, సైన్యం గానీ



ఇంతవరకు స్పందించలేదు. ఇటీవల కాలంలో హమాస్ పాకిస్థాన్‌లో తన ఉనికిని పెంచుకుంటోందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గతేడాది కూడా నాజీ జహీర్.. జైషే మహ్మద్ (జీఈఎం), లష్కరే తోయిబా వంటి ఉగ్రసంస్థల కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు.

**గాజా పేరుతో నిధుల సేకరణ**

మరోవైపు, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని అడ్డం పెట్టుకుని పాకిస్థాన్‌లోని జైషే మహ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్రసంస్థలు భారీగా నిధులు సేకరిస్తున్నాయని ఏథెన్స్‌కు చెందిన 'జియోపొలిటికో' అనే సంస్థ తన నివేదికలో వెల్లడించింది. గాజాకు మానవతా సహాయం అనే పేరుతో ఈ నిధుల సేకరణ జరుగుతోందని, వీటిని భారత్‌పై ఉగ్ర కార్యకలాపాలకు వినియోగించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అంతర్జాతీయ ఆర్థిక పర్యవేక్షక సంస్థ ఖీాఖీ నిఘానుంచి తప్పించుకునేందుకు ఈ ఉగ్రసంస్థలు తమ పంథా మార్చుకున్నాయి. బ్యాంకు ఖాతాలకు బదులుగా నేరుగా డిజిటల్ వాలెట్లలోకి నిధులు సేకరిస్తున్నాయి. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుమారుడు హమ్మద్ అజార్, సోదరుడు తల్హా అల్-సైఫ్ ఈ నిధుల సేకరణ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్నారని ఆ నివేదిక పేర్కొంది. ఈ పరిణామాలపై అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# చరిత్రపై దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలి

**న్యూఢిల్లీ:** దేశ చరిత్రలో గతంలో ఎన్నో దాడులు, అణిచివేతలు జరిగాయని, వాటికి ప్రతీకారం తీర్చుకోవాలని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అన్నారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని, ప్రతీకారం మంచిదే అయినా దానిని ప్రేరణ శక్తిగా మలుచుకోవాలని సూచించారు. ఇందుకోసం దేశ సైనిక, ఆర్థిక పాటవం, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాలని అన్నారు. మన పూర్వీకులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని, ఎన్నో పరీక్షలు, కష్టనష్టాలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, ధీరత్వం పుణికిపుచ్చుకోవాలన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్ డోభాల్ మాట్లాడారు.

'మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్ చంద్రబోస్




తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథా. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. ఆయన పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ మన అందరికీ స్ఫూర్తి అని డోభాల్ అన్నారు. నాయకత్వం గొప్పతనాన్ని వివరిస్తూ నెపోలియన్ అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు కూడా తాను భయపడనని, కానీ ఒక సింహం నాయకత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని నెపోలియన్ చెప్పేవారని అన్నారు. మనది ప్రగతిశీల సమాజమని, మనం ఇతరుల నాగరికత, ఆలయాలపై దాడులు చేయమని అన్నారు. భారతదేశంపై గతంలో జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఈ దాడుల్లో లెక్కకుమించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యాయని, గ్రామాలను దోచుకున్నారనీ, మన నాగరికతను అణిచివేశారని అన్నారు. చరిత్ర మనకు సవాళ్లు విసురుతోందన్నారు. అయితే ఇందుకు తగిన ఫైర్ ఇవాల్టి యువతలో ఉందన్నారు. ప్రతీకారం అనేది మంచి పదం కానప్పటికీ, అది శక్తిమంతమైనదని అన్నారు. దేశం కోసం మనం ప్రతీకారం తీర్చుకోవాలి, అందుకోసం విలువలతో కూడిన సమున్నత భారతదేశాన్ని పునర్నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

# స్వదేశీ వస్తువులను, మాతృభాషను ప్రజలు ప్రోత్సహించాలి

స్వదేశీ వస్తువులకు, మాతృభాషకు ఉన్న ఔనత్యాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ మరోసారి నొక్కిచెప్పారు. ప్రజలు స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని, అలాగే ఇంట్లో మాతృభాషలోనే మాట్లాడాలని కోరారు. మనం ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే, ఆత్మనిర్భర్ ఏకైక మార్గమని అన్నారు. అయితే దాన్ని విజయవంతం చేయడానికి ఏకైక మార్గం స్వదేశీ తెలిపారు. 2047 నాటికి భారత్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని, స్వదేశీ వస్తువులను తయారు చేయడానికి వ్యాపారులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం రాజస్థాన్ జోధ్‌పుర్‌లో జరిగిన మహేశ్వరి గ్లోబల్ కన్వెన్షన్‌లో ఆయన ప్రసంగించారు.

"మనం అన్ని రకాల భాషలను నేర్చుకోవాలి, ఇది పురోగతికి అవసరం. కానీ మనం మన మాతృభాషను మర్చిపోకూడదు. తల్లిదండ్రులు తమ పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడాలి. భారత సంస్కృతి, చరిత్ర గురించి వారికి తెలియజేయాలి. మాతృభాషతో పాటు అన్ని భాషలను నేర్చుకోవాలి. మహేశ్వరి సమాజానికి చెందిన దాతల జాబితా చాలా పెద్దది. దేశానికి అవసరమైనప్పుడల్లా దోహదపడిన సమాజం. వారు ఉద్యోగ అన్వేషకులు కాదు, ఉద్యోగ సృష్టికర్తలు. స్వాతంత్ర్యం తర్వాత రామాలయ ఉద్యమంలో ప్రాణాలను త్యాగం చేసిన మొదటి ఇద్దరు సోదరులు మహేశ్వరులు అనే వాస్తవం నుంచి సాంస్కృతిక పునరుజ్జీవనానికి వారి సహకారం ప్రాముఖ్యతను అంచనా వేయవచ్చు."

ఈ సందర్భంగా అమిత్ షా ఒక స్టాంపును కూడా విడుదల చేశారు. అందరం ఐక్యతతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ రాష్ట్ర పురోగతికి సమాజం చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. భారత్ పెద్ద ఎత్తున జరిగే సామాజిక వర్గాల సమావేశాలు దేశాన్ని విడదీయవని, పైగా అవి దేశాన్ని మరింత బలోపేతం చేస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అన్ని వర్గాలు స్వయం సమృద్ధి సాధించినప్పుడే దేశ స్వావలంబన సాధ్యమన్నారు. "కొందరు తమకు తామే ప్రగతిశీలవాదులమని



చెప్పుకునేవారు, 'మహేశ్వరి ఎక్స్‌పో' లాంటి పెద్ద ఎత్తున జరిగే సామాజిక సమావేశాలను విమర్శిస్తుంటారు. వ్యక్తిగతంగా నేను కూడా అలాంటి విమర్శలను చాలా ఎదుర్కొన్నాను. కానీ నా నమ్మకం ఏమిటంటే, ఇలాంటి సామాజిక నిర్మాణాలు భారత్‌ను మరింత బలపరుస్తాయే కానీ, ఏనాడూ విడదీయవు. ప్రతి సామాజిక వర్గం తమలోని అణగారిన వర్గాల సంక్షేమం, భద్రత పట్ల బాధ్యత తీసుకుంటే, దేశం మొత్తానికి మేలు జరుగుతుంది."

దేశానికి స్వతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ఉత్సవాలు జరుపుకున్నాం. ఈ ఉత్సవాల వెనుక 4 ప్రధాన లక్ష్యాలు ఉన్నాయని అమిత్ షా పేర్కొన్నారు. అవి: ఒకటి 1857 నుంచి 1947 వరకు జరిగిన స్వాతంత్ర్య సంగ్రామం గురించి యువతకు తెలియజేయడం. రెండోది గత 75 ఏళ్లలో దేశం సాధించిన అద్భుత విజయాలను వివరించడం, మూడోది 140 కోట్ల భారతీయుల్లో జాతీయ భావాన్ని, భారతీయతను బలోపేతం చేయడం. నాలుగోది 2047 ఆగస్టు 15 నాటికి, భారత స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి ప్రపంచంలోని అన్ని రంగాల్లో భారత్ అగ్రస్థానంలో నిలవాలనే ప్రధాని మోదీ సంకల్పాన్ని నెరవేర్చడం. ఇక చివరిగా సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలి. అప్పుడే 2047 నాటికి భారత్ ప్రతి రంగంలోనూ, ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మారుతుందని అమిత్ షా పేర్కొన్నారు.

## హైవే.. రద్దీ

విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. అయితే సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్‌కు 1 గంటలో చేరుకోవచ్చు. కానీ గత ఏడాది సంక్రాంతి సమయంలో భోగి ముందు రోజు 3-4 గంటల సమయం పట్టింది. అంతకు 2 రోజుల ముందు కూడా చాలా సమయం పట్టింది. ఇవాళ్టి నుంచే సెలువులు ప్రారంభమవుతుండటంతో ఈ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు జాతీయ రహదారిపై అండర్‌పాస్ వంతెన, సర్వీసు రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నగరం నుంచి తమ సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడే బదులు దానికి ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**ఈ మార్గాల్లో వెళ్తే సులువుగా :**

హైదరాబాద్ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు నార్కట్‌పల్లి వరకు వెళ్లి, అద్దంకి నేషనల్ హైవేపై నుంచి వెళ్తుంటారు. ఒకవేళ వీరు విజయవాడ హైవే మీదుగా వస్తే హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజా వద్ద రద్దీలో చిక్కుకొనే అవకాశం ఉంటుంది. ఈ నార్కట్‌పల్లి మీదుగా వెళ్లడం వల్ల పదుల కిలోమీటర్లు దూరం పెరిగినా, హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవే మీదుగా వెళ్తే ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. అలాగే ఓఆర్‌ఆర్ మీదుగా వెళ్లాలనుకునే వారు బొంగుళూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకొని నాగార్జునసాగర్ హైవేపైకి వెళ్తే సరిపోతుంది.

హైదరాబాద్ నుంచి భువనగిరి వైపు వెళ్లే వారు ఓఆర్‌ఆర్ పైకి వెళ్లి ఘట్‌కేసర్‌లో ఎగ్జిట్ తీసుకొని వరంగల్ హైవేలోకి ప్రవేశించొచ్చు. సికింద్రాబాద్, తార్నాక, ఉప్పల్ వైపు నుంచి కూడా నేరుగా భువనగిరికి చేరుకోవచ్చు.

ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు. నార్కట్‌పల్లి దాటితే వీరికి ట్రాఫిక్ తిప్పలు తప్పినట్లే.

చౌటుప్పల్‌లో ప్రతి ఆదివారం సంత జరుగుతుంది. ఆరోజు చౌటుప్పల్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. పండగ వేళ ఈ ట్రాఫిక్ బాధలు తప్పాలంటే ఇలా కొత్త మార్గాల్లో వెళ్లడం ద్వారా ప్రయాణం సాఫీగా సాగుతుంది.

శుక్రవారం సాయంత్రమే మొదలైన రద్దీ : శుక్రవారం సాయంత్రం నుంచి హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. ఈ రోజు నుంచి విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో సంక్రాంతి సంబురాలను సొంత ఊళ్లోలకు జరుపుకునేందుకు పల్లెకు పయనమయ్యారు. ఈ నేపథ్యంలో వాహనాలకు అంతరాయం కలగకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు.

కిటకిటలాడుతున్న బస్టాండ్లు : హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం ఏర్పడకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు టోల్‌ప్లాజా నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం నుంచి ఎంజీబీఎస్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీ నగర్ బస్టాండ్లు రద్దీతో కిటకిటలాడుతున్నాయి. సొంతూళ్లకు వెళ్తున్న వారితో బస్సులు నిండిపోయాయి. రద్దీకి అనుగుణంగా టీజీఎస్ ఆర్టీసీ అదనపు బస్సులు నడుపుతున్నా సరిపోవడం లేదు. ఇలా ఒక్కసారిగా రద్దీ పెరగడంతో ప్రయాణికులకు సరిపడా బస్సులు లేక ప్రైవేట్ వెహికల్స్‌ను ఆశ్రయించాల్సి వస్తోంది. వారు ఇదే అదునుగా టికెట్ ధరలను డబుల్ చేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## ఏదో ఒకరోజు 'హిజాబ్' ధరించిన మహిళే ప్రధాని అవుతుంది

"ఏదో ఒక రోజు హిజాబ్ ధరించిన మహిళ కచ్చితంగా భారతదేశానికి ప్రధానమంత్రి అవుతుంది. ఇది నా కల" అని ఏఐఎంఐ ఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మహారాష్ట్ర లోని షోలాపుర్‌లో శుక్రవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసం గించారు. భారత రాజ్యాంగం



కల్పించిన సమానత్వాన్ని, సమ్మిళితత్వాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ఎవరినైనా అత్యున్నత పదవిలో కూర్చోబెడు తుందని, మతంతో సంబంధం లేకుండా ఎవరైనా ప్రధాని కావచ్చని ఆయన ఉద్ఘాటించా రు. అయితే ఒవైసీ వ్యాఖ్యలపై బీజేపీ, శివసేన నేతలు తీవ్రస్థాయిలో ౹ండిపడ్డారు.

**పాకిస్థాన్‌తో పోలిక**

ఒవైసీ తన ప్రసంగంలో పొరుగు దేశం పాకిస్థాన్ రాజ్యాంగంతో భారత రాజ్యాంగాన్ని పోల్చి మాట్లాడారు. "పాకిస్థాన్ రాజ్యాంగం ప్రకారం, కేవలం ఒక మతానికి చెందిన వ్యక్తి మాత్రమే ఆ దేశానికి ప్రధాని కాగలరు. కానీ అంబేడ్కర్ రాసిన మన రాజ్యాంగం అలా కాదు. భారతదేశంలో ఏ పౌరుడైనా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మేయర్ కావచ్చు. అందుకే ఏదో ఒక రోజు హిజాబ్ కట్టుకున్న మా ఆడబిడ్డ ఈ దేశానికి ప్రధాని అవుతుందని నేను నమ్ముతున్నాను" అని ఒవైసీ అన్నారు.

**ప్రేమ గెలుస్తుంది**

ముస్లింలపై జరుగుతున్న విద్వేష ప్రచారంపైనా ఒవైసీ స్పందించారు. "ముస్లింలపై మీరు చిమ్ముతున్న విషం ఎక్కువ కాలం సాగదు. విద్వేషాన్ని వ్యాప్తి చేసే వారి అంతం త్వరలోనే చూస్తాం. ఏదో ఒక రోజు ప్రేమ సాధారణమవుతుంది. అప్పుడు ప్రజలకు అర్థమవుతుంది, తమ మెదళ్లను ఎలా విషపూరితం చేశారో వారు గ్రహిస్తారు" అని వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్‌పైనా ఫైర్**

ఇదే సభలో మాజీ కేంద్ర హోంమంత్రి పి. చిదంబరం, కాంగ్రెస్ పార్టీపై కూడా ఒవైసీ విరుచుకుపడ్డారు. ఉమర్ ఖాలిద్, షర్జీల్ ఇమామ్‌లకు బెయిల్ రాకపోవడానికి కాంగ్రెస్ తెచ్చిన చట్టాలే కారణమని ఆరోపించారు. "కాంగ్రెస్ హయాంలోనే యుఏపీఏ చట్టాన్ని కఠినతరం చేశారు. ఉగ్రవాదం నిర్వచనాన్ని మార్చింది మీరే. ఆనాడు నేను చెప్పాను, ఈ చట్టం దుర్వినియోగం అవుతుందని హెచ్చరించాను. ఈరోజు అదే చట్టం వల్ల ఇద్దరు యువకులు ఐదేళ్లుగా జైల్లో మగ్గుతున్నారు. వారికి బెయిల్ రావడం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ కాంగ్రెస్ నాయకుడైనా ఐదేళ్లు జైల్లో ఉన్నారా?" అని ప్రశ్నించారు.

**హిమంత కౌంటర్**

ఒవైసీ వ్యాఖ్యలపై అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ తనదైన శైలిలో స్పందించారు."రాజ్యాంగపరంగా ఎవరికీ అడ్డంకి లేదు. ఎవరైనా ప్రధానమంత్రి కావచ్చు. కానీ ఒక విషయం గుర్తుంచుకోవాలి. భారతదేశం హిందూ నాగరికత కలిగిన దేశం. మేము ఎప్పుడూ ఒకటే నమ్ముతాం. భారత ప్రధానమంత్రి ఎప్పుడూ ఒక హిందువే అయి ఉంటారు. దీనిపై మాకు పూర్తి విశ్వాసం ఉంది" అని హిమంత బిశ్వ శర్మ తేల్చిచెప్పారు.

**మీ పార్టీ అధ్యక్షురాలిని చేయగలరా? - బీజేపీ**

ఒవైసీ వ్యాఖ్యలకు బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా గట్టి కౌంటర్ ఇచ్చారు. "రాజ్యాంగం ఎవరినీ అడ్డుకోదు. హిజాబ్ ధరించిన వారు కూడా ప్రధాని కావొచ్చు. కానీ మియాన్ ఒవైసీ, మీకు నేను ఒక సవాల్ విసురుతున్నా. ముందుగా ఒక 'పస్మాండా' ముస్లిం మహిళను లేదా హిజాబ్ ధరించిన మహిళను మీ పార్టీ అధ్యక్షురాలిగా చేయండి. దేశం గురించి తర్వాత మాట్లాడుదురు గాని, ముందు మీ పార్టీలో ఆ పని చేసి చూపించండి" అని 'ఎక్స్' వేదికగా ఎద్దేవా చేశారు.

**పీఎం పోస్ట్ ఖాళీ లేదు - శివసేన**

శివసేన అధికార ప్రతినిధి షైనా ఎన్‌సీ కూడా ఒవైసీకి చురకలు అంటించారు. "ప్రస్తుతానికి ప్రధానమంత్రి కుర్చీ ఖాళీగా లేదు. నరేంద్ర మోదీ ప్రజాదరణ ఏంటో అందరికీ తెలుసు. ముందు మీ ఎంపీలను గెలిపించుకోండి. ఆ తర్వాత ప్రధాని పదవి గురించి కలలు కనండి. భవిష్యత్తులో మహిళా ప్రధానిని మేము కూడా కోరుకుంటాం. కానీ అది కులం, మతం, వస్త్రధారణ ఆధారంగా కాదు, కేవలం ప్రతిభ ఆధారంగా ఉండాలి" అని ఆమె స్పష్టం చేశారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**జలదంకి ఎస్సై సయ్యద్ లతీ పున్నిసా**

నెల్లూరు జిల్లా స్టేట్ బ్యూరో,
కృష్ణ మోహన్ జలదంకి మండలం(శుభోదయం న్యూస్):

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నెల్లూరు జిల్లా జలదంకి మండల పరిధిలో కోడి పందాలు, గుండాట, పేకాట వంటి అక్రమ జూద కార్యకలాపాలు నిర్వహించరాదని ఎస్ఐ సయ్యద్ లతీ పున్నిసా శనివారం నాడు విలేఖరుల సమావేశంలో హెచ్చరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు చట్టరీత్యా నేరమని, నిర్వహించే వారితో పాటు ప్రోత్సహించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిదంగా కోడి పందాలు నిర్వహించే ప్రాంతాలను కూడా గుర్తించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ప్రజలు శాంతియుతంగా, ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీ అజిత వేజండ్ల ఆదేశాల మేరకు కావలి డీఎస్పీ శ్రీధర్, కలిగిరి సీఐ వెంకట నారాయణ నేతృత్వంలో,ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పండుగ రోజుల్లో పోలీసు బందోబస్తు కట్టుదిట్టంగా ఉంటుందని, ఎక్కడైనా



కోడి పందాలు లేదా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే చర్యలు తీసుకుంటామని, అదేవిదంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని అయన మరొమారు హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి, ఏవైనా అక్రమ కార్యకలాపాలు జరిగితే వెంటనే సమాచారం అందించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఫ్లెమింగో ఫెస్టివల్

**జెండా ఊపి ప్రారంభించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయ శ్రీ**

తిరుపతి జిల్లా,
స్టేట్ బ్యూరో కృష్ణ మోహన్(శుభోదయం న్యూస్):

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని నేలపట్టు, అట్టగాని తిప్ప, బీవీ పాలెం,లో శనివారం ఉదయం నుంచి ఫ్లెమింగో ఫెస్టివల్ అంగ రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరు కాగా ఆయనతోపాటు సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. శనివారం ఉదయం నుంచి సూళ్లూరుపేట ప్రవేశ ద్వారం హోలీ క్రాస్ సర్కిల్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు భారీ ఊరేగింపు ప్రారంభమైంది,మరియు శోభాయాత్రతో ప్రారంభమైన ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ 2026 వేడుకలను సర్వేపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు సోమిరెడ్డి మరియు సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు నెలవల విజయశ్రీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారితోపాటు తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మరియు జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో డప్పు కళాకారుల చేత డప్పు వాయిద్యాలు, సన్నాయి మేళాలు, మరియు కోలాటాలు పంబలోళ్ల ప్రదర్శనలు, విచిత్ర వేషధారణలో అర్జున, దుర్యోధన, ఆంజనేయ, నరసింహ స్వామి, హరిదాసుల, పాత్రధారుల రూపాలలో కళాకారులు అనేక రూపాలలో దర్శనమిచ్చారు. ఎంతో శోభాయమానంగా కన్నుల పండుగగా ప్రారంభమైన ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ మూడు రోజులపాటు అంగ రంగ వైభవంగా జరుగుతుందని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి, మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి, డ్వామ పిడి శ్రీనివాస ప్రసాద్,సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ చెన్నయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 1008 అరటి పండ్ల అలంకరణలో స్వయంభు లక్ష్మీనరసింహ స్వామి

గోపవరం మండల,రిపోర్టర్ నాగేంద్ర
(శుభోదయం న్యూస్):



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు పుష్య మాసం ప్రారంభంతో మూడవ శనివారం సందర్భంగా వైభవంగా హోమం,అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు1008 అరటి పండ్ల తో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ 12/01/2026 వ తేదీన స్వామి వారి జన్మ నక్షత్రం అలాగే నవమి సోమవారం రోజున నరసింహ స్వామి ని దర్శించుకోవటం వలన ఋణ బాధలు,దీర్ఘ కాళిక అనారోగ్య సమస్య, సర్ప దోషం,సంతాన సమస్య ఉన్న వాళ్లకి కి దోషాలు ఎమి అయినా ఉంటే తొలగి పోయి సంతానం కలుగుతుంది అని ఈ విశిష్టమైన మాసం ధనుర్మాసం అలాగే వారం స్వామి జన్మ నక్షత్రం కనుక భక్తులు స్వామి దర్శించుకొని గ్రహ దోషాలు, సర్ప దోషాలను తొలగించుకొని సంపూర్ణ ఆశీర్వాదం స్వీకరించ వలసినది స్వామివారు తెలియజేశారు, తదుపరి స్వామి వారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది,అన్న ప్రసాద కైంకర్యం నిర్వహించినవారు నెల్లూరు ఏపీలిగుంట గ్రామానికి చెందిన నన్నపురెడ్డి హజరత్ రెడ్డి ధర్మపత్ని వరలక్ష్మి మరియు వీరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## రవణమ్మ మెమోరియల్ మల్లికార్జునరెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి





పామూరు మండల,
రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):

రవణమ్మ మెమోరియల్ మల్లికార్జునరెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు యువసముద్రం ఫౌండేషన్ నెక్స్ జెన్ రోబోటిక్స్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం డాక్టర్ పి.మల్లికార్జున రెడ్డి.యమ్.బి.బి.యస్ ఆర్తో.మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాము పరిసర ప్రాంత ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు ఆకలి తీర్చే వ్యక్తి నిజమైన దైవం దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని మండల పరిసర ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సంస్థ సభ్యులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రై డే ఫ్రైడే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ రావు

విశాఖ జిల్లా, ప్రతినిధి - రవికుమార్
(శుభోదయం న్యూస్):



ఈరోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పరిధిలో డ్రై డే ఫ్రైడే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు జీవీఎంసీ వారు ఎంతో ప్రయోగాత్మకంగా ఏర్పాటుచేసిన డ్రై డే ఫ్రైడే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు జీవీఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ముఖ్యఅతిథిగా విచ్చేసి విల్లూరు భాస్కరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ఎవేర్నెస్ ప్రోగ్రాం ప్రజలతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా ఉండాలని త్రాగునీరు మురుగునీరు మన ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎక్కడ నిల్వ చేయకుండా ఉండాలని చెప్పి చెప్పడం జరిగినది అలాగే కళాకారులతో కార్యక్రమాన్ని ప్రారంభించి కళాకారుల ద్వారాగా ప్రజలందరికీ ఈ మలేరియా సందేశాన్ని కళాకారుల చేత కూడా ఇప్పించడం జరిగినది. కార్యక్రమంలో 35 వ వార్డు సానిటరీ మరియు మలేరియా సిబ్బంది పాల్గొనడం జరిగినది. అలాగే మలేరియా డిస్ట్రిక్ట్ హెడ్ మరియు మలేరియా ఇన్స్పెక్టర్ మరియు ఏఎంహెచ్వో రాజు బయాలజిస్ట్ మూర్తి 35 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర స్వచ్ఛ సర్వేక్షన్ డైరెక్టర్ బొత్స రామిరెడ్డి మలేరియా ఇన్స్పెక్టర్ రాంబాబు జీవీఎంసీ శానిటరీ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## సంగం మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం కార్యక్రమం

నెల్లూరు జిల్లా,
సంగం రిపోర్టర్ మహేష్(శుభోదయం న్యూస్):



భక్తిశ్రద్ధలతో పాల్గొన్న హిందూ సోదరులు, యువత హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా సమ్మేళనం నిర్వహించిన నిర్వాహకులు గ్రామ పురవీధుల గుండా ఉత్సాహంగా సాగిన భారీ బైక్ ర్యాలీ కాషాయ జెండాలు, ధర్మ నినాదాలతో మార్మోగిన సంగం వీధులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులు హిందూ సంప్రదాయాల పరిరక్షణపై ప్రసంగాలు

## శ్రీశ్రీదుర్గాలమ్మ అమ్మవారి ని దర్శించుకున్న విల్లూరి

విశాఖ జిల్లా ప్రతినిధి - రవికుమార్(శుభోదయం న్యూస్) :



ఈరోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పరిధిలో స్వయంభుగా వెలిసిన శ్రీశ్రీదుర్గాలమ్మ అమ్మవారి దర్శనార్థం 35వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి విల్లూరి భాస్కరరావు విచ్చేసి ప్రజలందరూ కూడా చల్లగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పసుపు కుంకుమతో అభిషేకం చేసారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనడం జరిగినది.

## శ్రీస్వామి వివేకానంద జయంతోత్సవాలు ప్రారంభం

విశాఖ జిల్లా, ప్రతినిధి - రవికుమార్(శుభోదయం న్యూస్):



జనవరి 12వ తేదీ శ్రీస్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని, శ్రీస్వామి వివేకానంద జయంతోత్సవాల కార్యక్రమం ప్రారంభం అయ్యాయి. 5 రోజుల ఈ కార్యక్రమంలో పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలు, పలు సేవా కార్యక్రమాలు, కూచిపూడి నృత్య ప్రదర్శనలు, నిర్వహించడం జరుగుతుంది. ఈ జయంతోత్సవాలు కార్యక్రమానికి కళాభారతి అధ్యక్షులు ,ఎస్ ఆర్ కే ఇన్ఫ్రా ప్రాజెక్టు ఎం డి ఎం. సత్యనారాయణ రాజు యువ నాయకులు ద్రోణశీరాజు. శ్రీవాత్సవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి రోజు కార్యక్రమంలో రిషి సంపద ఆశ్రమ నిర్వాహకులు తులసి రావు, కృష్ణ చైతన్య యోగా కేంద్రం వ్యవస్థాపకులు గణేష్ ఆధ్వర్యంలో గాయత్రి హోమం, సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ, హిందూ ధర్మాన్ని విదేశాల్లో ప్రసారం మహోన్నత వ్యక్తి అని, వివేకానంద జయంతిని మానవసేవే మాధవసేవ లక్ష్యంతో గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ వారిని ఆయన అభినందించారు. అనంతరం బ్లైండ్ పీపుల్ కి బియ్యం, కందిపప్పు. మొదలైన నిత్యవసర వస్తువులు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## అనాథ మృతదేహానికి ఉచిత అంత్యక్రియలు ఆవర్ హ్యాండ్స్ సేవా సంస్థ

విశాఖ జిల్లా, ప్రతినిధి - రవికుమార్ (శుభోదయం న్యూస్):



గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని అనాథ మృతదేహం దొరకడంతో పోలీసులు చర్యలు ప్రారంభించారు. గాజువాక పోలీస్ రైటర్ నాయుడు మరియు కానిస్టేబుల్ వి చిరంజీవి సమాచారంపై స్పందించిన ఆవర్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి పిల్లి గోవింద రాజు స్మశాన వాటిక ఇంచార్జ్ ప్రసన్నకుమార్ గాజువాక.కానిస్టేబుల్ వి చిరంజీవి ఆ మృతదేహానికి ఉచిత దహన సంస్కారాలు నిర్వహించారు. సంస్థకు చెందిన ఉచిత అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని కాన్వెంటు కూడలి చావులమధుము శ్మశాన వాటికకు తరలించి, స్వంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించారు.మానవతను ప్రతిబింబించే ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

# పల్లెల్లో పరుగులు పెడుతున్న అభివృద్ధి






**మైలవరం నియోజకవర్గం లో రూ.6కోట్లతో పల్లెపండుగ 2.0**
**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

మైలవరం నియోజకవర్గ ప్రతినిధి,
(శుభోదయం న్యూస్ )

పల్లెపండుగ 2.0తో గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. పల్లెపండుగ 2.0లో భాగంగా విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో రూ.1.35 కోట్ల అంచనా వ్యయంతో సిమెంటు రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పల్లెపండుగతో గ్రామాల్లో సంక్రాంతి పండుగ ముందే వచ్చిందని ,అభివృద్ధిపై ప్రభుత్వ నిబద్ధతకు పల్లెపండుగ నిదర్శనమని మరో వైపు పేదల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తూ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తోందన్నారు. పల్లెపండుగతో కొన్ని గ్రామాల్లో నూటికి నూరుశాతం సిమెంట్ రహదారుల నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలు, వారి ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దార్శనికులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింప చేస్తున్నారని అన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.6కోట్లతో పల్లెపండుగ 2.0 కార్యక్రమం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో ఇబ్రహీంపట్నం మండలానికి రూ.70 లక్షలు, జి.కొండూరు మండలానికి రూ.70 లక్షలు, మైలవరం మండలానికి రూ.1.50 కోట్లు, విజయవాడ రూరల్ మండలానికి రూ.1.85 కోట్లు, రెడ్డిగూడెం మండలానికి రూ.1.20 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గంలో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి రూ.9.35 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలియజేశారు. గొల్లపూడి గ్రామ అభివృద్ధికి రూ.2.30 కోట్లు మండల నిధుల నుంచి మంజూరు చేసినట్లు వెల్లడించారు. గొల్లపూడి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రూ.15 కోట్ల డి.ఎం.ఎఫ్ నిధులకు ప్రతిపాదనలు పంపామని అనంతరం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభం అయిన షెట్టిల్ టోర్నమెంట్..

బద్వేల్ నియోజకవర్గం
రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారి మఠం నందు సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక ఆర్.సి.ఎం పాఠశాల గ్రౌండ్ నందు మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ ను టిడిపి మండల అధ్యక్షుడు శ్రీ చెన్నుపల్లి సుబ్బారెడ్డి మరియు ఎస్సార్ శ్రీనివాసులరెడ్డి, యల్లటూరు సాంబ శివ రెడ్డి,పూజ శివలు ఘనంగా ప్రారంబిశీచడం జరిగినది.ఈ పోటీలకు తెలుగు దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గా శ్రీ కానాల మల్లికార్జునరెడ్డి స్పాన్సర్ గా ఉంటూ విజేతలకు మొదటి బహుమతి గా 10016/- లు అలాగే రెండవ బహుమతి గా 5016/- లు అందజేయనున్నారు.ఈ పోటీలు ఐదు రోజుల పాటు జరగనున్నాయి.ఈ కార్యక్రమం లో మండల టీడీపీ నాయకులు మేకల సుధాకర్,చాపాటి సురేష్, గంగి రెడ్డి పల్లె సూరి,నాగయ్య తో పాటు ఆర్గనైజర్ లు సోమా అమర్నాథ్ రెడ్డి,భాష మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## సిద్ధవరంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎంఎల్ఏ

బిట్రగుంట(శుభోదయం న్యూస్):



బోగోలుమండలం సిద్దవరంలో శుక్రవారం కావలిశాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీచేశారు. గత ప్రభుత్వం హయాంలో రైతుల పూర్వీకులు సంపాదించిన ఆస్తిపత్రాలపై సైతం వారి బొమ్మలను వేసుకునే వారని, అది చూసిన బ్యాంకు అధికారుల సైతం రైతులకు రుణాలు మంజూరు చేయకుండా తిరస్కరించిన సంఘటనలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ఒక్క నెల్లూరు జిల్లాలోనే పాసు పుస్తకాల ముద్రణకు 18 కోట్ల మేర ఖర్చు చేసి రైతుల ఆస్తులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర తో కూడిన పాసు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన ప్రజాదర్బారులో గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఎస్ వి పాలెం గ్రామంలో తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని, గ్రామంలో అవసరమైన సిమెంటు రోడ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పై కార్యక్రమంలో తాసిల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, పి ఎ సి ఎస్ అధ్యక్షుడు చిలకపాటి వెంకటేశ్వర్లు సోమసిల ప్రాజెక్టు కమిటి మాజీచేర్మేన్ మధు బాబునాయుడు, స్థానిక నాయకులు ఆదిశేషయ్య, పెయ్యల సీనయ్య పలువురు మండల అధికారులు తదితరులుపాల్గొన్నారు.

## పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పండగల సందర్భంగా అక్రమ జూదం కోడి పందాల నివారణకు కఠిన చర్యలు తప్పవు

విశాఖ జిల్లా, ప్రతినిధి – రవికుమార్
(శుభోదయం న్యూస్) :



సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, రాబోయే పండగల నేపథ్యంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలు,పేకాట,గుల్లాట తదితర అక్రమ జూద కార్య కలాపాలు జరగకుండా నివా రించుటకు పెందుర్తి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది పండగల సమయంలో కొన్ని ప్రాంతాలలో అక్రమ కార్యకలాపాలు జరగ వచ్చుననే విశ్వసనీయ సమా చారం మేరకు, నాలుగు (4) ప్రత్యేక పోలీస్ బృందాలను (స్పెషల్ టీమ్స్) ఏర్పాటు చేసి, వాటిని నలుగురు సబ్ఇన్స్పెక్టర్ల తో సూపర్వైజింగ్ చేయిస్తూ పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర నిఘా మరియు గస్తీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ప్రత్యేక బృందాలు కరకవాని పాలెం,ఎస్.ఆర్.పురం, చింతల గ్రహారం లక్ష్మీపురం చింతగట్ల, జెర్రిపోతులపాలెం,చీమలపల్లి, పార్లపాలెం నారవ తదితర గ్రామాల అవుట్స్కర్ట్స్ ప్రాంతాల లో ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టాయి పోలీసుల సమర్థవంత మైన ముందస్తు చర్యలు నిరంతర గస్తీ మరియు కఠిన నిఘా కారణం గా పై ప్రాంతాలలో ఏ విధమైన కోడి పందాలు గాని, జూద కార్య కలాపాలు గాని జరగకుండా పూర్తిగా నివారించబడినవి ప్రస్తుతం పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు ప్రశాంతం గా కొనసాగుతున్నాయి అక్రమ జూద కార్యకలాపాలలో పాల్గొ నడం నేరమని అటువంటి చర్యల కు పాల్పడిన వారిపై కఠిన చట్ట పరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పెందుర్తి పోలీసులు హెచ్చరిస్తున్నారు ప్రజలు శాంతి యుతంగా పండగలు జరుపు కోవాలని ఎలాంటి అక్రమ కార్య కలాపాలకు సహకరించకూడదని కోరడమైనది.

# అక్రమ కేసులకు తెరపడింది

**తంగిరాల సౌమ్య గారిపై పెట్టిన 23 కేసులు పూర్తిగా కొట్టివేత**
**న్యాయవ్యవస్థ తీర్పుతో విజయగర్వం**

నందిగామ (శుభోదయం న్యూస్):



గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మొండితోక సోదరులు రాజకీయ కక్ష సాధింపులో భాగంగా గౌరవ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారిపై మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై బనాయించిన మొత్తం 23 అక్రమ కేసులు పూర్తిగా కొట్టివేయబడ్డాయి. చివరిగా నందిగామ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా భోగి పండుగ రోజున జగన్ బొమ్మలను తగలబెట్టిన ఘటనలో ప్రజలకు ఇబ్బంది కలిగించారనే ఆరోపణలతో నమోదైన కేసుపై శుక్రవారం నాడు గౌరవ నందిగామ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ విచారణ జరిపారు. విచారణలో నేరం నిరూపణ కాకపోవడంతో కేసును కొట్టివేస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. దీంతో గౌరవ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పై గత పాలనలో నమోదైన అన్ని కేసులు పూర్తిగా రద్దయ్యాయి. దళిత మహిళగా, ప్రజాప్రతినిధిగా తనపై పెట్టిన అక్రమ కేసులకు ఎక్కడా బెదురు లేకుండా న్యాయపోరాటం చేస్తూ,ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడిన నాయకురాలిగా తంగిరాల సౌమ్య నిలిచారని కూటమి నేతలు ప్రశంసించారు. గత వైసీపీ పాలనలో మొండితోక సోదరులు భయపెట్టాలనే ఉద్దేశంతో అన్యాయంగా కేసులు బనాయించినా, న్యాయవ్యవస్థ సత్యానికి అండగా నిలిచి న్యాయం చేసిందని కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ తీర్పుతో ప్రజాస్వామ్య విలువలు మరింత బలపడ్డాయని, అక్రమాలకు న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందనే విషయం మరోసారి రుజువైందని వారు పేర్కొన్నారు.

## జనసేన ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు దృష్టికి మండల సమస్యలు

అనకాపల్లి జిల్లా, ప్రతినిధి కిల్లి నాగరాజు
(శుభోదయం న్యూస్):



: మండలంలోని వివిధ గ్రామాల్లో తీరని సమస్యలు గా వెంటాడుతున్న పలు రహదారు ల సమస్యలను శనివారం బుచ్చయ్యపేట మండల జనసేన నాయకులు చోడవరం నియోజకవర్గం ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో గున్నెంపూడి, పెద మదీన, రాజాం, తురకలపూడి , కొండకొమ్ము, తిమ్మన్నపాలెం వయా కందిపూడి, పెదమదీన చినమదీన వరకు గల రహదారులు గురించి అలాగే వడ్డాది, విజయరామరాజు పేటల వద్ద నిర్మించవలసిన బ్రిడ్జి ల గురించి పవన్ కళ్యాణ్ దృష్టికి అత్యవసరంగా తీసుకు వెళ్లాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో డిఎస్ నాయుడు, గోవిందరావు, దొండా సాయి, గుండు గణేష్, మండపాక బాబురావు, బుదిరెడ్ల అరుణ్, పోలిరాతి సత్తిబాబు, సోమిరెడ్డి రాము పాల్గొన్నారు.

## కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాయదుర్గం "కే.టి.యస్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు"

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ – బసవరాజు శాస్త్రి
(శుభోదయం న్యూస్):



కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి నేతృత్వంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు సాంప్రదాయబద్ధంగా జరిగాయి. ఎన్సిసి క్యాడేట్లు,సంక్రాంతి పండుగ జరుపుకునే విధానాన్ని కళాశాల క్రికెట్ మైదానం నందు చక్కగా ప్రదర్శించి అలరించారు. ఈ సందర్భంగా వారు భోగి మంటలు, సంక్రాంతి రోజు చేసుకునే వంటకాలు అలాగే కనుమ రోజు ఎద్దులకు చేసే పూజలు, హరిదాసు వేషం అన్ని చక్కగా ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, విద్యార్థిని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన ఎన్సిసి సి.టి.ఓ మరియు ఎన్సిసి క్యాడేట్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.లక్ష్మీనారాయణ, కళాశాల అధ్యాపకులు కిరణ్ జక్కల, నాగరాజా రెడ్డి, డి నారాయణ జి.కోదండరాములు, ఎం లక్ష్మీనారాయణ, గోవర్ధన్ పాండురంగ, వినోద్ కుమార్, మల్లికార్జున, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమైక్య భవనము ప్రారంభోత్సవం

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్
– బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):



ఆదర్శ దివ్యాంగుల పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ దివ్యాంగుల సమైక్య భవనము ప్రారంభోత్సవానికి =ఋ సంస్థ చైర్మన్ డా. హరి నారాయణ, ఋ×ఋ సెక్టార్ డైరెక్టర్ శ్రీ రఫీక్ సర్ మరియు = ఋ సిబ్బంది పాల్గొనడం జరిగింది. సభను ఉద్దేశించి చైర్మన్ గారు మాట్లాడుతు సొసైటి ఏర్పాటు చేయడం దివ్యాంగులు భవిష్యత్తులో గుర్తింపు, గౌరవం రావడానికి ఆర్థిక అభివృద్ధి కి, నాయక లక్షణాలు పెంపొందిచుటానికి మంచి అవకాశం అని తెలియచేశారు. ఈ ఈ కార్యక్రమం లో 5 మండలాలు రాయదుర్గం నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులు, సంఘం లీడర్స్ పాల్గొనడం జరిగినది.

## బ్రహ్మంగారిమఠంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠం మండలంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా నేడు తెలుగు గంగ కాలనీలోని మైదానంలో..వాఎదీూ క్రికెట్ టోర్నమెంట్ ను బ్రహ్మంగారి మఠం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు... చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల టిడిపి సీనియర్ నాయకులు మూడమాల పోలిరెడ్డి, యస్ ఆర్ శ్రీనివాసులు రెడ్డి, సహకార బ్యాంకు చైర్మన్ యల్లటూరు సాంబ శివారెడ్డి, ఆవుల దస్తగిరి నాయుడు మరియు మండల టిడిపి నాయకులు పాల్గొని... మైదానంలో రిబ్బన్ కటింగ్ చేసి... టోపీని ఆవిష్కరించారు... ఈ కాయక్రమంలో..వాఎదీూ క్రికెట్ టోర్నమెంట్ టీమ్స్ పాల్గొన్నారు....

## కొండేపాటి సత్యనారాయణ చౌదరి చిత్రపటానికి నివాళులర్పించిన నేదురుమల్లి

వెంకటగిరి నియోజకవర్గం,
ఇంచార్జ్ వీసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి శనివారం సుళ్ళూరుపేట కు చెందిన నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్ అన్న కొండేపాటి సత్యనారాయణ చౌదరి ఇటీవల మరణించినారని తెలుసుకొని సుళ్ళూరుపేట లోని వారి నివాసానికి వెళ్లి వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారియొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్రజలు సంతోషంగా ఉంటే వైసీపీ తట్టుకోలేకపోతోంది





ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా ప్రజలు పండుగ చేసుకున్నా వైసీపీకి కడుపుమంటగానే ఉంది. తిరుమలలో మద్యం సీసాలు వేయటం ఆ పార్టీ కుట్రల సంస్కృతికి నిదర్శనం. ఇటువంటి కుళ్ళు రాజకీయాలతోనే 11 సీట్లకు పరిమితమయ్యారు. సంక్రాంతి సంబరాల్లో ఏలూరు ఎంపీ. గోపాలపురం నియోజకవర్గం వేళ్ళ చింతలగూడెం, నూజివీడు నియోజకవర్గం మీర్జాపురంలో జరిగిన సంక్రాంతి సంబరాలలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా ఉదయం 11 గంటలకు వేళ్ళ చింతలగూడెం చేరుకున్న ఎంపీ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా ప్రతినిధులతో ఎంపీ మాట్లాడారు. రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో ఉంటే వైసీపీ పార్టీ మాత్రం కుట్రలు, కుతంత్రాలతో రాష్ట్రంలో విధ్వంసాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా పవిత్రమైన తిరుమలపై వైసీపీ నీచ రాజకీయాలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వైసీపీ నేతలు, వారి సాక్షి మీడియా కలిసి ఖాళీ మద్యం సీసాలు తెచ్చి కొండపై పడేసి, ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఇటీవల వైకుంఠ ద్వార దర్శనాలను ప్రభుత్వం, టీటీడీ కలిసి అత్యంత కట్టుదిట్టంగా, భక్తులకు సౌకర్యంగా అద్భుతంగా నిర్వహించారనీ, దీన్ని తట్టుకోలేకపోయిన వైసిపి నేతలు మద్యం సీసాలు వేసి తిరుమలను అపవిత్రం చేసే కుట్రకు తెరతీసారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తిరుపతిలో దోపిడీలు చేశారని, కల్తీ నెయ్యి సరఫరా చేసి కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసారన్నారు. పరకామణి దొంగలతో కుమ్మక్కయి దేవుడికే నామం పెట్టారని విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడే దమ్ములేని వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారానికి తిరుమల వంటి పుణ్యక్షేత్రాన్ని వాడుకోవటాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. మధ్యాహ్నం నూజివీడు నియోజకవర్గం మీర్జాపురంలో జరిగిన సంక్రాంతి సంబరాలలో మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ఏర్పాటు చేసిన పశువుల ప్రదర్శనను, పాడి ఉత్పత్తుల ప్రదర్శనను తిలకించి, ఉత్తమ పశువుల పెంపకదారులకు మంత్రితో కలిసి బహుమతులను అందజేశారు. విజయా డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మంత్రి, ఎంపీలకు పశు ప్రదర్శన వివరాలను తెలియ చేశారు.

# ఖమ్మం పట్టణంలో లక్షలాదిమంది తో జరుగుతున్న కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జనవరి 18న ఖమ్మం పట్టణంలో లక్షలాదిమందితో జరుగుతుందని దీనిని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చింతలపూడి మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగే శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు చింతలపూడి పట్టణంలో సిపిఐ ఆఫీసు నుంచి కొత్త బస్టాండ్ ఆలపాటి కాంప్లెక్స్ మీదుగా ముస్లిం స్ట్రీట్ గురుపట్ల గూడెం రోడ్డు నుంచి పాత చింతలపూడి సమితి వారి గూడెం మల్లాయగూడెం పోతునూరు డియాన్రావుపేట రాఘవాపురం గణిజెర్ల మీదుగా చింతలపూడి కి మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ర్యాలీని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య సిపిఐ సీనియర్ నాయకులు జంగా రామచంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ సెంటర్లో జరిగిన మీటింగ్లో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఏర్పడి 2025 డిసెంబర్ 26 కి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వ సంవత్సరంలో అడుగుపెట్టిందని భారత కమ్యూనిస్టు పార్టీ ఆనాటి స్వతంత్ర పోరాటంలో కార్మిక కర్షకులను స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ముందుండి నడిపించిందని.పార్టీ ఏర్పడిన కొంతకాలానికి బ్రిటిష్ ప్రభుత్వం పార్టీపై నిషేధం విధిస్తే ఆనాటి కాంగ్రెస్ సభలో చేరి సంపూర్ణ స్వతంత్రం కోసం తీర్మానం చేయించిన చరిత్ర సిపిఐదేనని అనేక కుట్ర కేసులు మీరట్ కుట్ర కేసు ఇతర ఇతర కేసులను పార్టీ నాయకులు పై పెట్టి జైలుకు పంపించిన మొక్క పోనీదీక్షతో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని ఆ




తర్వాత బ్యాంకు జాతీయకరణ భూసంస్కరణ చట్టం తీసుకురావడంలో కమ్యూనిస్టుల చరిత్ర ఎనలేనిది అని అన్నారు. దున్నేవాడికి భూమి కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాది మంది ప్రజానీకానికి వేలాది ఎకరాలు భూమిని పంచి పెట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలు దే అన్నారు తర్వాత కాలంలో పాలకపక్షంతో సయోధ్యతో సమాచార హక్కు చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం గిరిజన హక్కుల చట్టం సాధించడంలో కమ్యూనిస్టులు పాత్ర ప్రత్యేకమైనది అన్నారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ముగింపు ఉత్సవాలను ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్నారని ఈ ముగింపు ఉత్సవాలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీల నాయకులు భారతదేశంలో ఉన్న వామపక్ష వాదులు లౌకికవాదులు ఈ ఖమ్మం బహిరంగ సభకు హాజరవుతున్నారని. లక్షలాదిమంది హాజరయ్యే ఈ బహిరంగ సభకు మన ఏలూరు జిల్లా నుంచి మూడు వేల మందిని సమీకరించడం కోసం ఏలూరు జిల్లా కమ్యూనిస్టు సమితి ప్రయత్నం చేస్తుందని ఈ ఖమ్మం మహాసభ జయప్రదం కోసం ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు మండల సహాయ కార్యదర్శి దొంత కృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ తొర్లపాటి రాజు ప్రజానాట్యమండలి నాయకులు ముల్లగిరి అలెగ్జాండర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇస్తరాకులు వెంకటేశ్వరరావు రైతు సంఘం నాయకులు తక్కెలపాటి ప్రసాద్ రావు తాడిగడప మాణిక్యాలరావు సిపిఐ పట్టణ నాయకులు ముల్ల గిరి నాగేశ్వరరావు మోర్తా అమ్ములు గట్టు వెంకటేశ్వరరావు రాజు బోయిన శ్రీనివాసరావు ముఠా కార్మిక సంఘం నాయకులు అప్పారావు,రమేష్, వెంకటేశ్వరరావు ఏఐవైఎఫ్ నాయకులు మల్ల గిరి నాని బాబులు బోయ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

# రాకేష్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సంబరాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం గవరవరం గ్రామంలో శ్రీ వెంకటపతి రాజు సాయి రాకేష్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంక్రాంతి సంప్రదాయాలను ప్రతిబింబించే నృత్యాలు, పాటలు, ముగ్గుల ప్రదర్శనలు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ వారిని ప్రోత్సహించారు. అనంతరం విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, గ్రామ పెద్దలు కలిసి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారిని శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం వల్లే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని అన్నారు. విద్యతో పాటు



విద్యార్థుల్లో నైతిక విలువలు, సంప్రదాయాలు పెంపొందించడంలో ఇటువంటి విద్యా సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, భవిష్యత్‌లో విద్యారంగానికి మరింత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాష్ట్ర బీజేపీ నాయకులు నిర్మలా కిషోర్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు విక్రమ కిషోర్, వంక కాంచనమాల,కొయ్యలగూడెం సొసైటీ ప్రెసిడెంట్ దుగ్గిన శ్రీనివాస్, కోన కుమార్, మన్నిడి సాయిబాబా, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, విద్యా సంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కే జి హెచ్ ఓపీ గేట్ దగ్గర అనాథ వృద్ధుడి మరణం అవర్ హ్యాండ్స్ సేవా స్ఫూర్తి

విశాఖ జిల్లా, ప్రతినిధి - రవికుమార్ (శుభోదయం న్యూస్) :



కే జి హెచ్ ఓపీ గేట్ సమీపంలో ప్రభుత్వ ఉచిత అన్నదాన కార్యక్రమం అన్నా క్యాంటీన్ భోజనాలపై ఆధారపడి జీవిస్తున్న అనాథ వృద్ధుడు మృతిచెందాడు. మహారాణి పేట పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తక్షణమే స్పందించి, సంఘటన స్థలానికి చేరుకుని, అవర్ హాండ్స్ సంస్థ ప్రతినిధి పిల్లి గోవిం దరాజుకి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే గోవింద రాజు తన సొంత ఖర్చులతోవారి సంస్థ యొక్క ఉచిత అంబులెన్స్ ద్వారా, మృతదేహాన్ని, చావులమదుము స్మశాన వాటిక కు తరలించి అంత్యక్రియలు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.ఈ సంఘటన అనాథులు, వృద్ధుల అవస్థలను గుర్తు చేస్తూ, సమాజంలో అందరూ ఆలోచించేలా చేస్తూ అవర్ హ్యాండ్స్ సేవా సంస్థ కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో నాటు సారా పై దాడులు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా శ్రీ.ఆవులయ్య గారు ఆదేశాల ప్రకారం చింతలపూడి మండలం తిమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఎక్సైజ్ శాఖ వారు దాడులునిర్వహించగా తాళం వెంకటేశ్వరావు రావు (2) లీటర్లు నాటు సారాయి స్వాధీన పరచుకొని టీవీఎస్ స్టార్ సిటీ మోటార్ సైకిల్ పై సారాయిను రవాణా చేయుచుండగా వాహనమును అదుపులోకి తీసుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది మరియు , మరియు సారాయి ను సరఫరా చేసిన అదే గ్రామము నకు చెందిన తాళం వెంకటేశ్వర రావు అని వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేయడమైనది!అలాగే టి.నర్సాపురం మండలం లోని మద్యం షాపులను తనిఖీ చేసిన అధికారులు ఈ దాడుల లో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ మరియు ఎస్ ఐ జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ.పి.అశోక్ తెలియజేశారు

## గోపాలపురం శాసన సభ్యుల క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని గోపాలపురంలో శాసనసభ్యులు శ్రీమద్దిపాటి వెంకటరాజు ఏర్పాటు చేసిన శాసనసభ్యుల క్రికెట్ టోర్నమెంట్లో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ శనివారం పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సంస్కృతి, సాంప్రదాయాలు ఒట్టి పడేలా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నిత్యం పనుల ఒత్తిడిలో ఉండే ఇలాంటి క్రీడలను నిర్వహించడం, ఉత్సాహంగా శాసన సభ్యులు పాల్గొనడం సమాజానికి ఒక మంచి సంకేతం ఇస్తుందని రోషన్ కుమార్ పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల వైపు ఆకర్షించటానికి ఇలాంటి క్రీడలు ఒక సూచిక అని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ తెలియజేశారు

## శ్రీ ఆదిత్య జూనియర్ కాలేజీలో సంక్రాంతి సంబరాలు

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ ఆదిత్య జూనియర్ కాలేజీలో రత్నం విద్యాసంస్థల అధినేత సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ మద్దుల శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ ఆదిత్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆర్ నాగరాజు బెల్లంకొండ డిగ్రీ కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ‌రాఖ షరీఫ్ శ్రీ ఆదిత్య జూనియర్ కాలేజ్ డైరెక్టర్ ఎన్ మధు నాయుడు అధ్యాపక అధ్యాపకేత్ర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రత్నం విద్యాసంస్థల అధినేత సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యత తెలుగు సంస్కృతి సాంప్రదాయాల గురించి అద్భుతంగా తెలియజేశారు

# పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో వేగం పెంచండి

**ఈ కేవైసీ పూర్తి చేసి రైతులందరికీ నూతన పాస్ పుస్తకాలు అందించండి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

శుభోదయం న్యూస్(శుభోదయం న్యూస్):

ప్రభుత్వ రాజముద్రతో నూతనంగా అందిస్తున్న పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. శనివారం కావలి ఆర్డీవో కార్యాలయంలో కావలి డివిజన్ పరిధిలో అమలవుతున్న రెవెన్యూ సంబంధిత కీలక అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల భూహక్కులకు భరోసా కల్పించే ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ బుక్స్ పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, ఈ కేవైసీ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. చెన్నాయపాలెం ప్రాంతంలో కొనసాగుతున్న భూసేకరణ (ల్యాండ్ అక్విజిషన్) ప్రక్రియపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. రైతుల అంగీకారం, అవార్డు ప్రతిపాదనలు తదితర అంశాల పురోగతిని అధికారులు వివరించగా, భూసేకరణలో పారదర్శకత, న్యాయం, వేగం తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి అపోహలు, ఇబ్బందులు కలగకుండా, చట్టప్రకారం అన్ని ప్రక్రియలను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. సమీక్షలో భాగంగా, కావలి డివిజన్‌లో ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పట్టాదార్ పాస్ బుక్స్ పంపిణీ స్థితి, ఇ.కె.వై.సి పూర్తి వివరాలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న రైతుల ఖాతాలపై కావలి ఆర్డీవో వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ కు వివరించారు. రైతుల భూహక్కులకు స్పష్టత కల్పించే ఈ పాస్ బుక్స్ పంపిణీతో పాటు ఇ.కె.వై.సి పూర్తి కావడం అత్యంత కీలకమని పేర్కొంటూ, మిగిలిన రైతుల ఖాతాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఒక్క రైతుకూ ఇబ్బంది కలగకుండా గ్రామస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.పై సమీక్ష సమావేశంలో కావలి ఆర్డీవో వంశీకృష్ణ తహసీల్దార్ సానాశ్రీనివాసరెఢి తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలకు సిద్ధంగా ఉంచిన బిర్రును ట్రాక్టర్ తో ధ్వంసం చేసిన నూజివీడు పోలీస్ సిబ్బంది

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ వారు నూజివీడు డీఎస్పీ శ్రీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు, రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలు నిర్వహించేందుకు నూజివీడు మండలం, పాత రవిచార్ల గ్రామంలో ఏర్పాటు చేసిన బారు లను, నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. రామ కృష్ణ ఆధ్వర్యంలో, నూజివీడు రూరల్ ఎస్ఐ శ్రీ జ్యోతిబసు తమ సిబ్బందితో కలిసి ట్రాక్టర్ సహాయంతో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా నూజివీడు రూరల్ ఎస్ఐ శ్రీ జ్యోతిబసు మాట్లాడుతూ పండుగ పేరుతో జూదా క్రీడలు, కోడిపందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని,ఇలాంటి అక్రమ కార్యక్రమాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు పోలీస్ వారికి సహకరించి సంక్రాంతి పండుగను సాంప్రదాయ పద్ధతులలో శాంతి యుతంగా, చట్ట బద్ధంగా జరుపు కోవాలని నూజివీడు రూరల్ పోలీసులు విజ్ఞప్తి చేసినారు.

## లింగసముద్రం లో ప్రామాదవశత్తు ఆర్టీసీ బస్సు క్రింద పడిన మహిళా

లింగసముద్రం కె సురేష్(శుభోదయం న్యూస్):



లింగసముద్రం నుండి నెల్లూరు వెళ్తున్నటువంటి ఆర్టీసీ బస్సు కుసుమ అనేటువంటి మహిళ తన బంధువుల్ని ఎక్కించిన తరువాత బస్సు ముందు కదులుతున్న సమయంలో ఆమె దిగుతూ వెనక టైర్ కింద తన యొక్క కాలుపడి కాలు యొక్క కండంతనూజు అయినది ఆమెను హుటాహుటిన 108 లో కందుకూరు హాస్పిటల్ కి తరలించారు.

## సిద్ధవరంలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎంఎల్ఏ

బిట్రగుంట(శుభోదయం న్యూస్):

బోగోలుమండలం సిద్దవరంలో శుక్రవారం కావలిశాసన సభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. గత ప్రభుత్వం హయాంలో రైతుల పూర్వీకులు సంపాదించిన ఆస్తిపత్రాలపై సైతం వారి బొమ్మలను వేసుకునే వారని, అది చూసిన బ్యాంకు అధికారుల సైతం రైతులకు రుణాలు మంజూరు చేయకుండా తిరస్కరించిన సంఘటనలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ఒక్క నెల్లూరు జిల్లాలోనే పాసు పుస్తకాల ముద్రణకు 18 కోట్ల మేర ఖర్చు చేసి రైతుల ఆస్తులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర తో కూడిన పాసు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన ప్రజాదర్బారులో గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఎస్ వి పాలెం గ్రామంలో తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని, గ్రామంలో అవసరమైన



సిమెంటు రోడ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పై కార్యక్రమంలో తాసిల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, పి ఎ సి ఎస్ అధ్యక్షుడు చిలకపాటి వెంకటేశ్వర్లు, సోమసిల ప్రాజెక్టు కమిటి మాజీ చేర్మేన్ మధు బాబునాయుడు, స్థానిక నాయకులు ఆదిశేషయ్య, పెయ్యల సీనయ్య పలువురు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 164వ జయంతి వేడుకలు........

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం,
నూజివీడు కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెంలోని స్థానిక వివేకానంద జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో కరస్పాండెంట్ & సెక్రటరీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 164వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వివేకానంద విద్యాసంస్థ కరస్పాండెంట్ ఆర్.పి.రాజు, మాట్లాడుతూ, స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శప్రాయుడని తెలిపారు ఆయన ధైర్యం సహనం ఓర్పు వంటి గుణాలు యువత జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు అనంతరం సెక్రటరీ ఆర్.నిర్మల మాట్లాడుతూ, స్త్రీలు మరియు యువతలో ధైర్యాన్ని నింపి, ఏ పని చేసినా వెనుకాడకుండా ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చిన మహానుభావుడు స్వామి వివేకానందుడని అన్నారు వైస్ ప్రిన్సిపాల్ ఎం.దొరబాబు విద్యార్థినులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వారి ప్రతిభను వెలికితీశారు అనంతరం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో వివేకానంద విద్యాసంస్థల డీన్ పవన్ కుమార్, ఏవో వెంకటేశ్వరరావు, వంశీ, వెంకన్న బాబు, మహేశ్, తులసి, అధ్యాపకులు, విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో లాడ్జి నిర్వాహకులకు పోలీసుల హెచ్చరికలు

మంత్రాలయం మండలం,
రిపోర్టర్ - రవి (శుభోదయం న్యూస్):

మంత్రాలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యం లో లాడ్జీల నిర్వహణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా లాడ్జి నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాల్సిన పలు నిబంధనలను సిఐ రామానుజులు వెల్లడించారు. లాడ్జీలలో బస చేయడానికి వచ్చే భక్తుల వాహనాలను నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే పార్క్ చేయించాలని ఆదేశించారు. రహదారులపై వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే లాడ్జీల్లో బస చేసే ప్రతి భక్తుని పూర్తి చిరునామా వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. చిరునామా వివరాలు నమోదు చేయని లాడ్జీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.భక్తుల నుంచి బలవంతపు వసూలు చేసినట్లు ఫిర్యాదులు అందితే సంబంధిత లాడ్జీలను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.లాడ్జి యజమానులు సరైన అనుమతులు, నియమ నిబంధనలతోనే లాడ్జీలను నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. అలాగే లాడ్జీల ఎంట్రీ, ఎగ్జిట్ ప్రదేశాల్లో మరియు చుట్టుపక్కల సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు.జాతీయ



రహదారి పక్కన ఉన్న లాడ్జీల యజమానులు రహదారిపై వాహనాలు ఆపకుండా చూడాలని, లాడ్జి ముందు అనుమతులు లేకుండా టీ కొట్టులు లేదా హోటళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.భక్తుల భద్రత, సౌకర్యాల కోసమే ఈ చర్యలు తీసుకుంటున్నామని, లాడ్జి నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

## శుభోదయం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్.

పామూరు మండల,
రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



శుభోదయం దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండ ర్ ను ఆవిష్కరించిన కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ య స్వంత్ ..ఆవిష్కరణ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ముందస్తు సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎటు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా సుఖ, సంతోషాలతో ఇంటిల్లిపాది పండుగను జరుపుకోవాలని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో శుభోదయం దిన పత్రిక రిపోర్టర్ బండి రమేష్, టీడీపీ యువ నాయకులు గుత్తి మహేష్, తాటిపత్రి మాల్యాద్రి రెడ్డి, పసుపులేటి పవన్ కళ్యాణ్, మరియు న్యూస్ 99, స్వతంత్ర యు ట్యూబ్ ఛానెల్ పాత్రి కేయు లు పాల్గొనడం జరిగింది

## పిడుగురాళ్లలో అభివృద్ధి పనుల పరిశీలన చేసిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల టౌన్,
రిపోర్టర్ శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్):



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణం నందు ఈనెల 12వ తేదీన అనగా సోమవారం నాడు ప్రారంభం కానున్న పిడుగురాళ్ల పట్టణ నూతన పురపాలక కార్యాలయం (మున్సిపల్ ఆఫీస్), పిడుగురాళ్ల పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ (ఐల్యాండ్ సర్కిల్) నందు నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పద్మశ్రీ స్వర్గీయ శ్రీ అన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహం మరియు వాటర్ ఫౌంటైన్, పిడుగురాళ్ల బైపాస్ రోడ్డు (మాచర్ల రోడ్డు ఎంట్రన్స్) నందు నూతనంగా ఏర్పాటు చేసిన "ఐ లవ్ పిడుగురాళ్ల సైన్ బోర్డు" మరియు వాటర్ ఫౌంటైన్ ని, పిడుగురాళ్ల పట్టణంలోని ఆంధ్రాబ్యాంక్ సెంటర్ నందు జరగనున్న బహిరంగ సభ స్థలాన్ని, మునిసిపల్ కార్యాలయంలోని ఏర్పాట్లను మరియు పిడుగురాళ్ల పట్టణంలో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిని గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారు పరిశీలించటం జరిగింది.

## సంపదలో 75% సమాజానికి ఇచ్చేస్తా

**కుమారుడి హఠాన్మరణం వేళ వేదాంతా అగర్వాల్ పునరుద్ఘాటన**

వేదాంతా గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్, తన సంపదలో 75% కంటే ఎక్కువ మొత్తాన్ని సమాజానికి విరాళంగా ఇస్తానని పునరుద్ఘాటించారు. అమెరికాలో ఆయన కుమారుడు అగ్నివేశ్ ఆకస్మిక మరణం తర్వాత సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో అనిల్ అగర్వాల్ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. భారత్ స్వయం సమృద్ధిపై తన కుమారుడు ఎంతో నమ్మకంతో ఉండేవారని అనిల్ గుర్తుచేసుకున్నారు. మన దేశానికి లోటు ఏమీ లేదని.. ఏ విషయంలోనూ వెనకబడి ఉండకూడదన్నది అగ్నివేశ్ అభిప్రాయంగా వెల్లడించారు.

## రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు

తిరుపతి జిల్లా, స్టేట్ బ్యూరో
కృష్ణమోహన్, శ్రీహరికోట(శుభోదయం న్యూస్):





తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శనివారం నాడు ఇస్రో చైర్మన్ నారాయణన్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ, ఈనెల 12వ తేదీన ఉదయం పది గంటల 19 నిమిషాలకు శ్రీహరి కోటలోని రాకెట్ ప్రయోగ కేంద్రంలో పిఎస్ఎల్వి రాకెట్ ప్రయోగం జరగబోతుందని, ఈ ప్రయోగం విజయవంతం కావాలని నేడు శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఈసంవత్సరం ఇదే మొదటి ప్రయోగం అని, పిఎస్ఎల్వి సి 62 రాకెట్ ప్రయోగం ద్వారా, భూ పరిశీలన కోసం ఈ ఓ యస్ చీ 1 ఉపగ్రహంతో పాటు, వివిధ దేశాలకు చెందిన ఎనిమిది మైక్రోసాటిలైట్లను కూడా ప్రయోగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత ఏడాది పీఎస్ఎల్వీ ప్రయోగంలో కొంత అవరోధం ఏర్పడిందని ఈసారి వాటిని అధిగమించి ప్రయోగాన్ని విజయవంతం చేసే విధంగా చేపట్టామని అన్నారు. ఈ ప్రయోగంతో 34 దేశాలకు చెందిన 442 ఉపగ్రహాలను మన దేశం నుంచి ప్రయోగిస్తున్నట్లు ఈ ప్రయోగానికి రేపు ఉదయం 12 గంటల 19 నిమిషాలకు కౌంట్ డౌన్ ప్రారంభమవుతుందని వివరించారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ

నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు
(శుభోదయం న్యూస్):

గూడూరు మండలంలోని అలిమిలి- కందుకూరు గ్రామాలకు సమీపానఉన్న కనుమ రాయి కొండమీద వెలసిన శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో జనవరి 10వ తేదీ శనివారం నాడు స్వామి వారికి పల్లకి సేవ వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా జరిగినది.



# సంక్రాంతి సెలవులు కావడంతో పారిజాత గిరి వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం,
నూజివీడు కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):

జంగారెడ్డిగూడెం లో గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఉత్తరం వైపు ఏడుకొండలలో ఆరో కొండపై పారిజాత వృక్షాల్లో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో ఈరోజు వేకువ జామున నాలుగు గంటల 30 నిమిషాలకు ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోదాదేవి యొక్క తిరుప్పావై ప్రవచనం ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్, ఆచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించబడుతుంది ఉదయం 5 గంటలకి ఈ స్వామివారి ప్రత్యేక అలంకరణ తోమాల సేవ తీర్థ ప్రసాద గోష్టి అనంతరం భక్తులు దర్శించారు ఈరోజు గిరి ప్రదర్శన భక్తులు వేలాది సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు స్వామివారి కంకణాధార ధరించి గిరి ప్రదక్షిణ ఏడు కొండలు కాలినడకన కొండపైకి చేరి శ్రీ స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని అష్టోత్తర పూజలు చేసుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకి ఉచిత అన్న ప్రసాద వితరణ అత్యంత వైభవం గా జరిగింది ఉచిత అన్న ప్రసాద వితరణ దాతలు మన జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు 1, గంట రవీంద్ర గారు 2,అర్జ కళ్యాణరమేష్ గార్లు వీరికి ఆలయ అర్చకులు శ్రీ స్వామి వారి శేష వస్త్రాలు శ్రీ స్వామి వారి ప్రసాదాలు శ్రీ స్వామివారి వేద ఆశీస్సులతో సన్మానించారు ది 11 1 2026ఆదివారం ఉదయం 10గం,, లకు కూడారై ఉత్సవం 108 గంగాళలు, ప్రసాదం తో పూజాకార్య క్రమము జరుగుతుంది అని ఆలయం కార్య నిర్వహణ అధికారి కలగల శ్రీనివాస్ తెలియజేశారు ఈరోజు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ, కన్నా కృష్ణ, కొప్పుల నాగ సురేంద్ర, ఆరేపల్లి నాని, ఒడిగళ్ళ కుమారి ప్రియాంక, దివ్య ప్రసన్న, పాల్గొన్నారు ఈరోజు ఆలయం ఆదాయం పూజా టికెట్ల ద్వారా ప్రసాదాల ద్వారా విరాళాల ద్వారా సుమారు 1లక్ష ఒక వెయ్యి రూపాయలు ఆలయ వచ్చినట్లు



ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో లింగపాలెం మండల స్థాయిలో హిందూ సమ్మేళనం

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్
(శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో శనివారం లింగపాలెం మండల స్థాయిలో హిందూ సమ్మేళనం జరిగినది. ముఖ్య అతిధిగా అనఘానంద స్వామి హిందూ ధర్మం గురించి భారతదేశ విశిష్టత గురించి ప్రవచనము ఇచ్చారు. ఈ ప్రవచనములో భారతదేశము ధర్మ భూమి అని , హిందూ అనేదే సనాతన జీవన విధానమని తెలిపారు ఈ హిందూ సనాతన ధర్మం ప్రకృతిని కాపాడాలని పవిత్ర నదులను కలుషితం చేయవద్దని స్వదేశీ ఉత్పత్తి వినియోగములను పాటించాలని కుటుంబ వ్యవస్థను ఆచారములను పటిష్టం చేయాలని గో సంరక్షణను ఆచరించాలని తెలిపారు. యువతీ యువకులు దేశాభివృద్ధిలో భాగస్వామ్యులవ్వాలని తెలిపారు. పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయములు తెలపాలి. మన ఋషులు అందించిన విలువలను పాటిస్తూ మన పండుగల ప్రాధాన్యత కుల మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా హిందువులందరు ఏకం కావాలని తెలిపారు.దేశభక్తి లేని దైవభక్తి పరిపూర్ణమైనది కాదని, దేశభక్తి ముఖ్యమైన అంశంగా పాటించాలని బోధించారు. దేశభక్తి సత్సంగము సనాతన ధర్మ రక్షణకు దేవాలయములు కేంద్రాలు అవ్వాలని తెలిపారు. సాక్షాత్తు రాముడు కృష్ణుడు నడయాడిన పుణ్యభూమి గంగా కృష్ణ గోదావరి నదులు ప్రవహించిన పవిత్ర భూమి శంకరాచార్యులు స్వామి వివేకానంద వంటి



పుణ్యపురుషులు జన్మించిన ధర్మ భూమిలో హిందువులందరూ హిందూ సంప్రదాయంలో ప్రోత్సహించాలని కె.డి.యన్ సత్యనారాయణ తెలిపారు కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఆర్ఎస్ఎస్ నిర్వహణ విశ్వనాథ్ తన ప్రసంగంలో హిందువుగా జీవించాలని భారతీయులందరూ హిందువులేనని సాధన ద్వారా ప్రతి ఒక్కరు ఒక గంట దేశము గురించి ఆలోచించాలని దేశభక్తితో మెలగాలని తెలిపారు. రాష్ట్రీయ స్వయ సేవ సంఘం కార్యక్రమములు హిందూ జాగృతిక నిర్వహించు ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ ఏలూరు జిల్లా నిర్వాహ విశ్వనాథ్ సుధాకర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గారపాటి నాగబుద్ధవరప్రసాద్ బిజెపి జిల్లా కార్యదర్శి కుర్ర సుబ్రహ్మణ్యం, బిజెపి నాయకులు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు రాయంకుల చక్రధరరావు , జిల్లా సెక్రటరీ కట్టా శివ గణేష్, జిల్లా భౌతిక ప్రముఖ తాళ్లూరి సుధాకర్, ఖండ కార్యవహ రావిపాటి సతీష్, ఆర్ ఎస్ ఎస్ మండల అధ్యక్షురాలు నిమ్మగడ్డ బేబీ సరోజినీ భారత స్త్రీ ధర్మాలు ఆచారములు గురించి వివరించారు.

## మంత్రి అనగాని సత్య ప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బిసి నాయకులు

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



రెవెన్యూ మినిస్టర్ రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బిసి బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్, బీసీ బడుగు బలహీన వర్గాల రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట రాంబాబు బీసీ నాయకులు,

# జాతీయ స్థాయి ఎడ్లపందేలపై శాసన సభ్యులు తాటిపర్తి విలేఖరుల సమావేశం

ఎర్రగొండపాలెం మండల,
రిపోర్టర్ నారాయణ(శుభోదయం న్యూస్)

యర్రగొండపాలెం లో జాతీయ స్థాయిలో జరుపుతున్న ఎడ్లపందేలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఎడ్లపందేలు జరిగే మైదానంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు ఈసమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ రాజకీయాలకు తావులేకుండగా జాతీయ స్థాయిలో జరిగే ఎడ్లపందేల పైనే ఆయన ప్రసంగం సాగింది ఎడ్లపందేలకు తమిళనాడు కర్నాటకలతో పాటు తెలంగాణ నుంచి పోటీలలో పాల్గొనెందుకు చరవాణి ద్వారా సంప్రదిస్తున్నారని అలాంటి వారందరి రూటు మ్యాపుతో పాటు క్యూఆర్ కోడ్ ద్వారా సమాచారం అందిస్తున్నమని తెలిపారు సమాజ అభివృద్ధిలో విలేఖరుల పాత్ర ప్రముఖ మైందని యర్రగొండపాలెం లో నా ప్రయాణ ప్రస్తానంలో విలేకరు సహకారం మరువ లేనిదని కొనియాడారు ఎడ్ల పందాలు మన సంస్కృతిలో భాగమని ఇవి రైతుల బలాన్ని, సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయని ముఖ్యంగా సంక్రాంతి



సంబరాల సమయంలో ప్రజలకు ఉత్సాహాన్ని నింపుతాయని ఈ పందాల నిర్వహణ, ఒంగోలు జాతి గిత్తల ప్రదర్శన, వాటి పౌరుషంతో సాగే ఈ ఎడ్లపందేలు యర్రగొండపాలెం పట్టణ ప్రాముఖ్యతను దిశదశలకు తెలుసే విధంగా చెయడమే నాఈ ప్రయత్నం అంటూ పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండలం వైసీపీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి లతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధ్యక్షులు యంపీపీలు సర్పంచులు జడ్పీటీసీలు యంపిటీసీలు లతో పాటు ఆపార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# “ఆడపిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు, భద్రతే నా జీవిత లక్ష్యం- ఎమ్మెల్యే -చిర్రి

జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):

పేద ఆడపిల్లల భవిష్యత్తుకు బాట వేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సుకన్య సంరక్షణ యోజన కింద 50 మందికి పోస్టల్ ఖాతాల ప్రారంభం. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టినరోజు సందర్భంగా మరో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జీలుగుమిల్లి మండలానికి చెందిన పేద కుటుంబాల నుంచి ఎంపిక చేసిన 50 మంది ఆడపిల్లలకు వారి భవిష్యత్తు భద్రత లక్ష్యంగా చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సుకన్య సంరక్షణ యోజన పథకం కింద రూ.10,000 రూపాయలతో 50 పోస్టల్ ఖాతాలు తెరిచే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పోస్టల్ ఖాతాల ప్రారంభానికి అవసరమైన నగదును పోలవరం ఎమ్మెల్యే కుమార్తె చిర్రి కీర్తన చేతుల మీదుగా పోస్టల్ అధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం మహిళా సాధికారతకు, ఆడపిల్లల భవిష్యత్తు రక్షణకు నిదర్శనంగా నిలిచిందని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,“ఆడపిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు భద్రతే నా జీవిత లక్ష్యం అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. పుట్టినరోజును సేవకు అంకితం చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టాం అని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఆడపిల్ల స్వావలంబన సాధించేలా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి ” అని చిర్రి బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజల



మనసుల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా, ఎమ్మెల్యే బాలరాజు సేవా దృక్పథానికి మరో మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే తండ్రి చిర్రి కృష్ణయ్య, సంబంధిత పోస్టల్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## నందికొట్కూరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**చేతుల మీదుగా పాములపాడు ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

పాములపాడు,మండల రిపోర్టర్ - జి.సాయి కృష్ణ
(శుభోదయం న్యూస్):



ఈరోజు పాములపాడులోనీ, జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానం లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, గ్రామ ప్రజల సహకారంతో, గ్రామ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ మొద టి రోజు కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నందికొట్కూ రు నియోజవర్గం మాజీ శాసన సభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి తరిగోపుల నాగే శ్వరావు, తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు కురువ. ఎల్లయ్య, ఎస్సై- పి.తిరుపాలు హాజరయ్యారు. మొదటి బహుమతికి స్పాన్సర్లుగా జిల్లా బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ & తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కురువ రమేష్, శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆర్.ఎస్.ఆర్.గోపాల్, మమతా క్లినిక్ డాక్టర్ ఎం.రాజు పాల్గొన్నారు. రెండో బహుమతికి స్పాన్సర్లుగా ఎస్వీఎల్ రంజిత్, వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ కురువ నాగరాజు, మూడో బహుమతికి స్పాన్సర్లుగా టైలర్ లింగారెడ్డి, డిష్ రామచంద్ర వ్యవహరించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి బ్రాహ్మణకోట్కూరు వర్సెస్ లింగాల మధ్య జరిగిన ఇనాగ్రేషన్ మ్యాచ్‌కు రిబ్బన్ కటింగ్ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి, క్రికెట్ పోటీలను అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కురువ వెంకటేశ్వర్లు, మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల నారా యణ, వీరారెడ్డి, వెంకటస్వామి, తిమ్మయ్య, బాలస్వామి, యోహాన్, లోకేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బాలీశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రామ సుబ్బయ్య,పి.హుసేన్ భాష, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ జాల కృష్ణుడు, చెలిమిళ్ళ దేగల.లోకేశ్వరుడు, తదితరులు పాల్గొన్నారు.అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మొదటి రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేషనల్ హైవే తహసిల్దార్ కార్యాలయం వరకు కొత్త స్తంభాల లైన్ ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ

పాములపాడు, మండల రిపోర్టర్ - జి.సాయి కృష్ణ(శుభోదయం న్యూస్):



పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, ఆమె కుమారుడు మేకల.రాజశేఖర్ నేషనల్ హైవే ఎన్హెచ్ 340సి నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు వీది లైట్ల కోసం కొత్త విద్యుత్తు స్తంభాల లైన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మ, ఆమె కుమారుడు మేకల రాజశేఖర్ మాట్లాడుతూ ఈ నూతన లైన్ వలన తహసిల్దార్ కార్యాలయానికి, వెలుగు కార్యాలయానికి, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు, గ్రామ సచివాలయానికి, హౌసింగ్ ఏఈ కార్యాలయానికి, భారత్ గ్యాస్ గోడౌన్ కు, తదితర అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, భవిష్యత్తులో ప్రజలకు అన్ని వసతులకు పనిచేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, విద్యుత్తు సిబ్బంది, తదితర వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## సంక్రాంతి సంబరాలు భాగంగా సెయింట్ మార్క్ స్కూల్లో ముగ్గుల పోటీ

పామూరు మండల,
రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



2026 సంవత్సర పుష్య మాసంలో సూర్యుడు ధనురాశి నుండి మకర రాశిలోకి మారే శుభదినాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. నాటినుండి ఉత్తరాయన పుణ్యకాలం ప్రారంభమవుతుంది. రైతులు తమ పంటలను ఇంటికి తీసుకువచ్చి సంతోషించే శుభదినం సంక్రాంతి. ఆంధ్రుల అతి ముఖ్య పెద్ద పండుగ. సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని స్థానిక సెయింట్ మార్క్స్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ప్రారంభమైనవి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యం. జయకుమార్ గారి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. ప్రిన్సిపాల్ యం.జయకుమార్ గారు ముగ్గుల పోటి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది రైతుల పండుగని, భోగి రోజు భోగిమంటలతో పాటు చిన్న పిల్లలకు రేగి పండ్లతో స్నానం చేపిస్తారని ,సంక్రాంతి రోజు కొత్త ధాన్యంతో పొంగళ్ళు చేస్తారని, కనుమ రోజు రైతుల కష్టంలో భాగమైన పశు వులను పూజించి పండుగ చేసుకుంటారని, ఇందులో మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు సైన్స్ కూడా దాగి ఉందని, వివరించారు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులు ఉపాధ్యాయు లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆగని జర్నలిస్టుల పోరు

రాజమహేంద్రవరం, జిల్లా ప్రతినిధి రాజేశ్వరరావు (శుభోదయం న్యూస్):

3వ రోజుకు చేరుకున్న రిలే నిరసన దీక్ష

– ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు మరియు ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాలంటూ నిరసనలు

– జర్నలిస్టులకు న్యాయం చెయ్యకపోతే మరింత ఉధృతంగా భవిష్యత్తు కార్యచరణ

– అధికార యంత్రాంగం స్పందించకపోతే తాడో–పేడో తేల్చుకుంటాం



ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వ నమోదుతోపాటు ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాలంటూ మరియు గత ఏడు సంవత్సరాల ఆర్థిక వ్యవహారాలపై విచారణ చేపట్టాలనే నినాదంతో చేపట్టిన రిలే నిరసన దీక్ష మూడవ రోజుకు చేరుకుంది. వర్కింగ్ జర్నలిస్ట్ జేఏసీ ఆధ్వర్యంలో మూడవరోజు రిలే నిరసన దీక్షను సీనియర్ జర్నలిస్టు రామ్మూర్తి నిరసనకారులకు పూలదండలు అలంకరించి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ గత రెండు రోజులుగా రిలే నిరసన దీక్షలు చేపట్టినప్పటికీ అధికారుల్లో చలనం రాకపోవడం దురదృష్టకరమన్నారు. చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించి రిలే నిరసన దీక్షను చేపట్టామని దానికి అధికారుల సానుకూలంగా స్పందించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. జర్నలిస్టుల న్యాయపరమైన సమస్యను పరిష్కరించని పక్షంలో మరింత జఠిలం చేయాల్సి వస్తుందన్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న రిలే నిరసన దీక్షకు పలువురు ప్రజాప్రతినిధులు మద్దతు తెలిపారన్నారు.ు

# తపస్ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరిగిన సంక్రాంతి సంబరాలు

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, నూజివీడు కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):





జంగారెడ్డిగూడెం లో తపస్ విద్యార్థుల తల్లుల కోసం ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయగా, వాటిలో ప్రతిభ చూపిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ బహుమతులను ప్రీతి కిచెన్ అప్లైన్సెస్ , చందనా బ్రదర్స్, సాయి దుర్గ హాస్పిటల్ వారు స్పాన్సర్ చేయడం విశేషం అనంతరం పాఠశాల ప్రాంగణంలో భోగిమంటలు, గంగిరెద్దుల ఆటలు, హరిదాసు కీర్తనలు, గాలిపటాల ఎగురవేత, సాంప్రదాయ దృశ్యాల అలంకరణలు నిర్వహించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. విద్యార్థుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో తపస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా తపస్ విద్యాసంస్థల చైర్మన్ దాకారపు కృష్ణ, వైస్ చైర్మన్ పారే పల్లి నరేష్ గారు, డైరెక్టర్లు బుద్ధాల సురేష్, గోపాలకృష్ణ, హరి ప్రసాద్, ప్రిన్సిపాల్ మిని మో ల్ మేడమ్, సత్యనారాయణ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని నిర్వాహకులు తెలియజేసారు.

# మంగిన వెంకటరమణ ఆధ్వర్యంలో ఏపీ ట్రైకర్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు





పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):

పోలవరం మండలం ఆంధ్రప్రదేశ్ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పుట్టినరోజు వేడుకలను ఆయన నివాసంలో (కొండ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చైర్మన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు అభిమానులు కార్యకర్తలు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు. అలాగే టిడిపి మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గోదావరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలను నాయకులు మండల అధ్యక్షులు స్వయంగా వడ్డించి ఆయన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోదావరి వృద్ధాశ్రమంలో వృద్ధులు ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులను వృద్ధులు దీవించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ మండల అధ్యక్షులు కోడి శ్రీనివాసు, పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, గూటాల మాజీ మండల అధ్యక్షులు పాపోలు గణపతి రత్తయ్య, కొత్త పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు, కృష్ణారావు పేట సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు పాదం. ప్రసాద్, సర్పంచ్ సబ్బరపు శ్రీరామమూర్తి, జనసేన వీర మహిళ మామిడిపల్లి స్వాతి, నీటి సంఘం అధ్యక్షులు పాయం సాయి, నునకాని ధర్మేంద్ర, మాజీ ఏఎంసి డైరెక్టర్ కుంచె దొరబాబు, టౌన్ ప్రెసిడెంట్ పోతుల శ్రీను, కరబండి నాగరాజు, పిల్లి నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడ్ల వినోద్, పి.సత్యనారాయణ, ఆకుల రాజ, పట్నాల నారాయణరావు, జల్లేపల్లి పెద్దబ్బులు, రెల్లి కొండబాబు, ఇల్లా సత్యనారాయణ, కాప రాంబాబు, కుడిదల శ్రీను, జల్లేపల్లి నరసింహారావు, రొంగల అప్పారావు, ఏనుగుల శ్రీనివాస్, బ్యాటరీల పోసి, నాయకులు కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# రష్..రష్‌గా బస్టాండ్లు, రైల్వేస్టేషన్

**హైదరాబాద్ :** తెలుగు వారికి పెద్ద పండగ సంక్రాంతి. ఎంత దూరంలో ఉన్నాసరే సంక్రాంతికి ఊరు వెళ్లాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉంటుంది. అందుకే సొంతూళ్లకు బయల్దేరే వారితో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రోడ్లు జామ్ అయ్యాయి. బతుకుదెరువు కోసం వచ్చి వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఏదో వాహనం పట్టుకొని ఊరికి వెళ్దామని బయల్దేరడంతో ఆర్టీసీ బస్‌లు, ట్రైన్స్, ప్రైవేటు వాహనాలు అన్నీ కూడా కిటకిటలాడుతున్నాయి. ఇలా పట్టణాల నుంచి పల్లెలకు వెళ్తున్న జనంతో రోడ్లు కిక్కిరిసి పోగా, రైల్వేస్టేషన్లు, బస్టాండ్, విమానాశ్రయాలు కూడా రద్దీగా మారాయి. ఏటా కనిపించిన దృశ్యాలే సీన్లే రిపీట్ అయ్యాయి. తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో వాహనాలు బారులు తీరాయి. సంక్రాంతికి వెళ్లే వాహనాలతో టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల కొద్ది వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నా రద్దీని నియంత్రించడం అధికారుల వల్ల కాలేదు. టోల్ ప్లాజాల వద్దే కాకుండా హైదరాబాద్ శివారు ప్రాంతాలు, బెంగళూరు శివార్లలో ట్రాఫిక్ జామ్ జనాలకు చుక్కలు చూపిస్తోంది. ప్రస్తుతం ఈ ట్రాఫిక్ క్లియర్ అవ్వడానికి గంటల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. సంక్రాంతి రద్దీని తట్టుకునేం దుకు రైల్వే శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రెగ్యులర్‌గా నడిచే రైళ్లకు అదనంగా ట్రైన్స్ కలిపి మొత్తంగా 800లకుపైగా ట్రైన్స్‌ను నడుపుతోంది. వీటిలో కేవలం సంక్రాంతికి వెళ్లే వారి కోసమే 150కిపైగా ట్రైన్స్ రన్ చేస్తోంది. ఎన్ని ట్రైన్స్ నడుపుతున్నా ఊరికి వెళ్లే ప్రయాణికులకు మాత్రమే సీట్లు లభించడం లేదు. ఆన్‌లైన్‌లో రిజర్వేషన్లు పెట్టిన క్షణాల్లోనే ఫుల్ అవుతన్నాయి. . ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బెంగాల్, కర్ణాటక వెళ్లే ట్రైన్స్ కిటకిటలాడుతున్నాయి. ట్రైన్స్ ఏర్పాటు చేయడమే కాకుండా రైల్వేస్టేషన్లపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషిన్లు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీనికి తోడు ఆన్‌లైన్‌లో కూడా సాధారణ టికెట్ తీసుకునే ఫెసిలిటీ తీసుకొచ్చింది రైల్వే శాఖ. వీటిపై రాయితీ కూడా ఇస్తోంది. ట్రైన్స్‌లో టికెట్ దొరకని వారు బస్‌లవైపు చూస్తున్నారు. అందుకే రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన రోడ్ రవాణా సంస్థలు ప్రత్యేక బస్‌లను ఏర్పాటు చేసింది.ఆంధ్రప్రదేశ్‌తో పోల్చుకుంటే తెలంగాణ ఎక్కువ స్పెషల్ బస్‌లను వేసింది. వాటికి స్పెషల్ ప్రైస్ పెట్టింది. ఆంధ్రప్రదేశ్ మాత్రం రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాలకు ప్రత్యేక సర్వీస్‌లు నడుపుతోంది. గతంతో పోల్చుకుంటే ఈసారి ప్రత్యేక సర్వీస్‌లు ఎక్కువగా లేకపోవడంతో జనాలకు ప్రైవేటు ఆపరేటర్లు దిక్కు అయ్యారు. సంక్రాంతి రద్దీని దృష్టిలో పెట్టుకొని సాధారణ ఛార్జీలే వసూలు చేయాలని ప్రైవేటు ఆపరేటర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## కేవలం సిఎం, సిఎస్ మాత్రమే అధికారులను మాత్రమే బదిలీ చేస్తారు

**టిక్కెట్ల ధరల పెంపు సంబంధించి ఏ ఫైల్ తన వద్దకు రాలేదు**

**బెనిఫిట్ షోల కోసం తనను ఎవరూ సంప్రదించలేదు**

**కుటుంబాలను ఇబ్బంది పెట్టేలా రాతలు రాయొద్దని మంత్రి కోమటిరెడ్డి హితవు**

**హైదరాబాద్ :** కేవలం సిఎం,సిఎస్ మాత్రమే అధికారులను మాత్రమే బదిలీ చేస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కుటుంబాలను ఇబ్బంది పెట్టేలా రాతలు రాయొద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... మహిళా ఐఎస్ఎస్ పై దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత నల్గొండకు నలుగురు కలెక్టర్ల మారారని, తన జిల్లాలోనే కాదు..మంత్రులు, ఎమ్మెల్యేలకు తెలియకుండానే బదిలీలు జరుగుతాయని తెలియజేశారు. మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని కోమటి రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కలెక్టర్ల బదిలీలు, పదోన్నతులు సర్వసాధారణం అని.. అధికారుల మీద అభాండాలు వేయటం సరికాదని అన్నారు. రేటింగ్ లు, వ్యూస్ కోసం దుష్ప్రచారం సరికాదని, అధికారుల కుటుంబాల గౌరవం గురించి కూడా ఆలోచించాలని సూచించారు. సినిమా పరిశ్రమపై ఇంకా దృష్టి పెట్టలేదని, పుష్ప సినిమా తర్వాత బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపు ఉండదని చెప్పానని అన్నారు. బెనిఫిట్ షోలు, టికెట్ల పెంపు కోసం తన వద్దకు రావొద్దని చెప్పానని, సినీ పరిశ్రమ గురించి పట్టించుకోవడం మానేశానని, టిక్కెట్ల ధరల పెంపు సంబంధించి ఏ ఫైల్ తన వద్దకు రాలేదని చెప్పారు. బెనిఫిట్ షోల కోసం తనను ఎవరూ సంప్రదించలేదని, సంధ్య థియేటర్ బాధిత కుటుంబానికి రూ. 25 లక్షలు అందించానని తెలియజేశారు. బాధిత బాలుడిని చదివిస్తానని చెప్పానని, చిత్ర పరిశ్రమ సమస్యల కంటే ప్రజల సంక్షేమం, అభివృద్ధి పనులే తనకు ప్రాధాన్యత ఇచ్చానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## క్యాసారం కల్వర్ట్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం

**సంగారెడ్డి :** పటాన్ చెరు నియోజకవర్గం లోని గ్రామాలు, పట్టణాలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామంలో 30 లక్షల రూపాయలతో చేపట్టనున్న కల్వర్టు నిర్మాణ పనులకు, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లకడారం గ్రామంలో 20 లక్షల రూపాయల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపటనున్న అంతర్గత మురుగునీటి కాలువలు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలోనూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.

## యాదవులు రాజకీయంతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి

**వనపర్తి :** సర్వ అధికారాలు రాష్ట్రపతి తర్వాత సర్పంచులకే.....ప్రతి యాదవ సర్పంచ్ సీఎం స్థాయికి ఎదగాలి. యాదవులు రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం మాజీ చైర్మన్ పెండెం కురుమూర్తి యాదవ్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాములు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవులు కోరారు, వనపర్తి జిల్లాలోని 14 మండలాలలోని అన్ని గ్రామ పంచాయతీ యాదవుల సర్పంచులకు, ఉపసర్పంచులకు సన్మాన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని కొత్తకోట మండల కేంద్రం సమీపంలో గల శ్రీకృష్ణ దేవాలయం ఆవరణంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏవి ఏర్పడిన యాదవులు పెద్ద సంఖ్యలో గెలవాలని వారు కోరారు, సర్పంచ్ పదవి అంటే గ్రామానికి ప్రథమ పౌరుడు అని రాష్ట్రపతికి ఉన్న అధికారాలు సర్పంచ్కు ఉంటాయని వారన్నారు, ప్రభుత్వాలు ఏవి ఉన్న సర్పంచ్లు మాత్రం అధిక సంఖ్యలో గెలవాలని యాదవ అభివృద్ధి పథకాల సాధన కోసం తమ వంతు కృషి చేసుకోవాలని వారు కోరారు, గతంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సహకారంతో యాదవ జాతి అభివృద్ధికి పాటుపడ్డారని అదే తరహాలో కాంగ్రెస్ పార్టీలో ఉండే ప్రజాప్రతినిధులు కూడా యాదవుల అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు కోరారు, యాదవులు జిల్లాలో దాదాపు 24 శాతం ఉన్నారని యాదవులు ఓటు వేసే యంత్రాలు కాదని ప్రజా ప్రతినిధిలుగా గెలిచే ఆయుధాలుగా ఉండాలని వారు కోరారు, జిల్లాలో ఉండే సర్పంచులు ఉపసర్పంచులు ఒకే చోటకు చేరుకొని పండగ వాతావరణం లో ఘన సన్మానం చేసుకోవడం హర్షించదగా విషయమని వారన్నారు, వనపర్తి కి చెందిన సామాజిక సేవ వేత్త వాగ్దేవి జూనియర్ కళాశాల, యజమాని ూం ఃజ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాదవులకు భోజన వసతి సర్పంచి ఉప సర్పంచ్ కు శాలువాలు, డైరీలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు, ప్రజలు, శ్రీకృష్ణ కమిటీ సభ్యులు, జిల్లాలోని 14 మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచులు ఉపసర్పంచ్ లతోపాటు పెద్ద సంఖ్యల వార్డు మెంబర్లు పాల్గొన్నారు

## బెట్టింగ్ ఎస్ఐ అరెస్ట్.

**హైదరాబాద్ :** సమాజంలో శాంతిభద్రతలను కాపాడవలసిన చేతులే నేరాలకు పాల్పడితే. రక్షణ కవచమే భక్షిస్తే ఏమవుతుందో అంబర్‌పేట ఎస్సై భాను ప్రకాష్ రెడ్డి ఉదయం నిరూపిస్తుంది. ఒక బాధ్యతాయుతమైన పోలీసు అధికారిగా ఉండి, ప్రజల ఆస్తులను కాపాడాల్సిన స్థానంలో కూర్చొని, స్వయంగా దొంగతనాలకు, అక్రమాలకు పాల్పడి నేడు చంచల్‌గూడ జైలు ఊచలు లెక్క పెడుతున్న పరిస్థితి తెలుగు రాష్ట్రాల్లోనే సంచలనంగా మారింది. ఈ కేసులో వెలుగు చూస్తున్న నిజాలు పోలీసు శాఖను సైతం విస్మయానికి గురి చేస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారంలో కీలకమైన అంశం బెట్టింగ్. భాను ప్రకాష్ రెడ్డి గత కొంతకాలంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసైనట్టు ప్రాథమిక విచారణలో తేలింది. జూదం కారణంగా చేసిన అప్పులు తీర్చుకోవడానికి ఆయన ఒక అత్యంత దారుణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. వివిధ కేసుల్లో పోలీసులు రికవరీ చేసిన నగదు, బంగారాన్ని బాధితులకు లేదా కోర్టుకు అప్పగించాల్సి ఉంటుంది. కానీ ఆయన తన సొంతానికి వాడుకున్నాడు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తును ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయకుండా లేదా తప్పుడు లెక్కలు చూపిస్తూ, వాటిని బయట తాకట్టు పెట్టి, అప్పులు తీర్చుకోవడానికి ప్రయత్నించాడు. రక్షక భటుడు దొంగగా మారిన ఈ తీరుపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. భాను ప్రకాష్ రెడ్డిపై ఉన్న మరో ప్రధాన ఆరోపణ సర్వీస్ రివాల్వర్ అదృశ్యం. పోలీసులకు ప్రభుత్వం ఇచ్చే ఆయుధం అత్యంత పవిత్రమైంది. బాధ్యతాయుతమైంది. అయితే తన రివాల్వర్‌ను భాను ప్రకాష్ రెడ్డి పోగొట్టుకున్నాడు. ఇది పోలీసుల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. మొదట పోలీసు విచారణలో ఆయన పరస్పర విరుద్ధమైన స్టేట్‌మెంట్‌లు ఇచ్చినట్టు తెలుస్తోంది. రైలులో ప్రయాణిస్తున్న సమయంలో తన గన్ ఎక్కడో పడిపోయిందని ఆయన అధికారులకు చెప్పాడు. అయితే ఆ గన్ కోసం ఎంత వెతికినా ఆ ఆచూకీ లభించలేదని ఆయన స్వయంగా అంగీకరించాడు. అసలు ఆ గన్ నిజంగానే పోయిందా, లేదా దాన్ని కూడా ఎక్కడైనా తాకట్టు పెట్టారా అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఉన్నతాధికారుల విచారణలో భాను ప్రకాష్ రెడ్డి అక్రమాలు ఆధారాలతో నిరూపణ అయ్యింది. దీంతో వెంటనే పోలీసులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. అత్యంత విషాదకరమైన, విస్మయకరమైన మలుపు ఆయన కెరీర్, భాను ప్రకాష్ రెడ్డి ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన గ్రూప్ –2 పరీక్షలల్లో ఉత్తీర్ణత సాధించి, మంచి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. తెలంగాణ పోలీసు శాఖ నుంచి రిలీవ్ అయి, ఏపీలో కొత్త హోదాలో చేరాలని ఆయన ఇప్పటికే ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసుకున్నాడు. ఒక గౌరవప్రదమైన హోదా నుంచి అంతకంటే మెరుగైన హోదాలోకి వెళ్లాల్సిన వ్యక్తి కేవలం బెట్టింగ్ వ్యసనం వల్ల జీవితాన్ని చేతులారా నాశనం చేసుకున్నాడు. ఇప్పుడు అరెస్టు కావడంతో ఆయన కొత్త ఉద్యోగం వచ్చే అవకాశం దాదాపుగా మూసుకుపోయినట్టే.